K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 212, పేజీలు - 09

శుక్రవారం, నవంబర్ 3, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

# నమ్ముకున్న కాళేశ్వరమే నట్టేట ముంచుతుందా..?

## - ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ వరుస షాక్‌లు

- లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం స్కామేశ్వరంగా మారిందా - ఎన్నికల ముందు కాళేశ్వరం డిజైన్ లోపాలు బయట పడుతుండడంతో గులాబీ పార్టీలో గుబులు
- కాళేశ్వరం లోని లోపాలపై కేంద్రం నిర్ణయమేంది. - ఎన్నికలు ముగుసే వరకు మౌనం వహించి కమిటీ నివేదికను బహిర్గతం చేయక పోవడం బీజేపీ, బీఆర్ఎస్ మధ్య సయోధ్యనే కారణం
- మేడిగడ్డ లోపాలకు విద్రోహచర్యనే కారణమనగా, నిర్మాణలోపమే కారణమని నివేదికలుత - నమ్ముకున్న కాళేశ్వరమే బీఆర్ఎస్ పుట్టి ముంచనుందా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్‌కు ఏది బలం అనుకున్నారో ఇప్పుడు అదే బలహీనంగా మారుతోందా కాళేశ్వరం స్కామేశ్వరం నిజమేనా ప్రజలు కేసీఆర్ అవినీతిని విశ్వసిస్తున్నారా అంటే అవుననే సమాధానం వస్తోంది ఇటు బీఆర్ఎస్ అటు విశ్లేషకుల నుంచి. సీఎం కేసీఆర్, ముఖ్యమైన మంత్రి కేటీఆర్, ఆర్థిక మంత్రి హరీశ్‌రావుతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలంతా గొప్పగా చెప్పుకునే కాళేశ్వరం ప్రాజెక్టు ఎన్నికలకు ముందు అధికార బీఆర్ఎస్‌కు అతి పెద్ద తలనొప్పిగా మారింది. ఇప్పటికే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయింది. విద్రోహ చర్య అంటూ కేసులు పెట్టినా నిర్మాణ, డిజైన్ లోపమేనని ప్రాథమికంగా నిర్ధారించారు. కేంద్రం కూడా రంగంలోకి దిగింది. ఒక్క పిల్లర్ కాదని, ఐదారు కుంగిపోయాయనని గుర్తించారు. ఇప్పుడీ బ్యారేజీని ఖాళీ చేశారు. మరమ్మతులు ఎలా చేయాలా అని ఆలోచిస్తున్నారు.

6లో

# నేను విచారణకు రాను

- ఈడీ నోటీసులపై కేజ్రీవాల్ సంచలనం
- ఢిల్లీ మద్యం కుంభకోణంపై ఈడీ, సీబీఐ విచారణ
- ఆప్ నేతలు సహ పలువురిపై కేసుల నమోదు
- కేజ్రీవాల్‌కు పీఎంఎల్ఏ కింద నోటీసులు జారీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తనకు జారీ అయిన సమన్లను వాపస్ తీసుకోవాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కు లేఖ రాశారు. ఆ నోటీసులు పూర్తిగా రాజకీయ కక్షతో చేసినవని అభివర్ణించారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఆయన ఈడీ కార్యాలయంలో హాజరుకావాల్సి ఉంది. అరవింద్ కేజ్రీవాల్ కు సమన్లు జారీచేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈడీ కార్యాలయం సమీపంలో

6లో

# సీఎం జగన్ మానసిక పరిస్థితి ఆందోళనకరం

## - గవర్నర్ జోక్యం చేసుకోవాలన్న లోకేష్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం జగన్ ఉన్మాదిలా మారి చంద్రబాబుపై రోజుకో తప్పుడు కేసు పెడుతున్నారని.. పిచ్చి పీక్స్ కి చేరిన నేపథ్యంలో సీఎం కుర్చీలో ఉండడానికి జగన్ అనర్హుడని లోకేష్ ప్రకటించారు. దిగజారిన జగన్ మానసిక స్థితిపై గవర్నర్ జోక్యం చేసుకుని కేంద్రానికి నివేదిక పంపాలని విజ్ఞప్తి చేశారు. పిచ్చి జగన్ మానసిక పరిస్థితి ఆందోళనకరస్థాయికి చేరిందని, గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకుని, కేంద్రానికి నివేదిక పంపాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మీడియాకి ఒక ప్రకటన విడుదల చేశారు.

### జగన్ పిచ్చి ముదిరిపోయింది

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై రోజుకో తప్పుడు కేసు పెడుతోన్న సిఎం జగన్ కి పిచ్చి బాగా ముదిరిపోయిందని జనం చర్చించుకుంటున్నారని తెలిపారు. కక్షతో రగిలిపోతున్న జగన్ నైజం ఏంటో రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్థం అయ్యిందన్నారు. సీఎం స్థానంలో ఉండి ఉన్మాదిలా మారి, సిఐడిని వైసీపీ అనుబంధ విభాగంగా మార్చుకుని..ప్రతిపక్ష నేతమీద కేసుల మీద కేసుల పెట్టడం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. ప్రతిపక్షాన్ని వేధించేందుకు వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ, ఈ స్థాయిలో

6లో

# కాంగ్రెస్‌తో కామ్రేడ్ల కటీఫ్

- ఒంటరిగానే బరిలోకి
- 17 మందితో తొలి జాబితా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సమీకరణాలు రోజు రోజుకు పూర్తిగా మారిపోతున్నాయి. ఈ ఎన్నికల్లో ఎలాగైనా బీఆర్ఎస్‌కు అధికారం దక్కనీయొద్దన్న బలమైన లక్ష్యంతో బరిలోకి దిగుతున్న కాంగ్రెస్ అందుకోసం

6లో

# ప్రతి నీటిబొట్టునూ ఒడిసి పట్టడమే లక్ష్యం

- విశాఖ వేదికగా ఐసీఐడీ కాంగ్రెస్ ప్లీనరీ ప్రారంభం
- హాజరైన కేంద్రమంత్రి షెకావత్, సీఎం జగన్
- ఏపీకి అవకాశం రావడ అదృష్టమన్న ఏపీ సీఎం
- ఐసీఐడీ ప్లీనరీలో సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో సాగునీటి రంగం, వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం జగన్ తెలిపారు. విశాఖ రాడిసన్ బ్లూ హెూటల్ లో సెంట్రల్ వాటర్ కమిషన్, ఏపీ జల వనరుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 25వ ఐసీఐడీ కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాన్ని, ఆయన కేంద్ర మంత్రి షెకావత్ తో కలిసి గురువారం ప్రారంభించారు. సుమారు 90 దేశాల నుంచి 500 మంది ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ నెల 8 వరకూ ప్లీనరీ జరగనుంది. తొలుత ముఖ్య అతిథులను సత్కరించిన అనంతరం వారికి నిర్వాహకులు జ్ఞాపికలు బహూకరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజనీ, గుడివాడ అమర్నాథ్ సైతం పాల్గొన్నారు.

### శుభ పరిణామం

విశాఖలో నీటి పారుదల రంగంపై సదస్సు జరగడం శుభ పరిణామమని సీఎం జగన్ తెలిపారు. ఏపీలో విస్తారమైన తీర ప్రాంతం ఉందని, దాన్ని సక్రమంగా వినియోగించుకుంటున్నామని పేర్కొన్నారు. సాగునీరు, వ్యవసాయం రంగంపై ప్రభుత్వం

6లో

# ఆ పార్టీ అధికారంలోకి వస్తే అధోగతే

## - ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ హెచ్చరిక

- కాంగ్రెస్ పార్టీకి 11సార్లు అవకాశమిస్తే ఏమీ చేయలేదని విమర్శ
- రైతు బంధు ఇస్తుంటే కాంగ్రెస్ నేతలు దుబారా అంటున్నారని ఆగ్రహం
- రైతుబంధును క్రమంగా రూ.16వేలకు పెంచుతామన్న కేసీఆర్
- ధరణి తీసేస్తే రైతుబంధు, రైతుబీమా కూడా పోతాయి
- రాహుల్ గాంధీకి ఎద్దు, ఎవుసం ఎరుకనా?



**నిర్మల్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును ఎంతో జాగ్రత్తగా వినియోగించుకోవాలని లేదంటే గోసపడతామని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. నిర్మల్, ధర్మపురి, బాల్కొండ ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడిన కేసీఆర్ కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు గుప్పించారు. ఒక్క ఛాన్స్ ఎందుకు.? పంటికి అంటకుండా మింగుదామనా.? అని కాంగ్రెస్‌పై కేసీఆర్ వ్యంగ్యాస్త్రాలు

6లో

# బీజేపీ అభ్యర్థుల మూడో జాబితా విడుదల

- 35 మందితో మూడో జాబితా
- కొత్త, పాత కలయికగా లిస్టు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సుదీర్ఘ కసరత్తు అనంతరం తెలంగాణ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలకు అభ్యర్థుల మూడో జాబితాను బీజేపీ విడుదల చేసింది. మొత్తం 35 మందితో మూడో లిస్టును రిలీజ్ చేసింది. ఈసారి పలువురు పార్టీ సీనియర్ నేతలు, కొత్తగా పార్టీలో చేరిన వారికి టికెట్లు కేటాయించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గతంలో ప్రాతినిధ్యం వహించిన అంబర్ పేట నియోజకవర్గం నుంచి కృష్ణ యాదవ్ బరిలోకి దిగుతున్నారు. అందోల్ అసెంబ్లీ టికెట్ బాబుమోహన్‌కు ఇచ్చారు. ఉప్పల్ నుంచి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్, సనత్ నగర్ నుంచి మర్రి శశిధర్ రెడ్డికి టికెట్ ఇచ్చారు. మూడో జాబితాలో ఒకే ఒక్క మహిళకు టికెట్ కేటాయించారు. హుజూర్ నగర్ నుంచి శ్రీలతారెడ్డికి ఛాన్స్ ఇచ్చారు. సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న కామారెడ్డి స్థానం నుంచి ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. ఇటీవల బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావులకు టికెట్లు దక్కలేదు. సీనియర్ నేతలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్, విజయశాంతి కూడా టికెట్లు దక్కలేదు. మొత్తం 119 స్థానాలకుగాను మూడు విడతలుగా 88 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించారు. అందులో బీసీలకు 33 స్థానాలు, వెలమ ఆరు స్థానాలు, రెడ్డిలకు -24, ఎస్టీ -09, ఎస్సీలకు-13 బ్రాహ్మణలకు

6లో

# ఎన్నికల్లో సొంత సైన్యం

## - అన్ని రాజకీయ పార్టీల్లో ఇదే పరిస్థితి

- ఎన్నికల భాధ్యతల కేటాయింపుపై నాయకుల దృష్టి
- బంధు,మిత్రులకే పెద్దపీట
- కుటుంబ సభ్యులు, నమ్మిన బంట్లకే కీలక పనుల అప్పగింత
- అసహనం వ్యక్తం చేస్తున్న ద్వితీయ శ్రేణి నాయకులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలల్లో విచిత్ర పోకడల వల్ల ద్వితీయ స్థాయి నాయకుల్లో తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచార భాద్యతలు, ఇతర పనుల కోసం తమ సొంత సైన్యాన్ని సిద్ధం చేసుకుంటు కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, నమ్మకమైన స్నేహితులను నియోజకవర్గాలకు రప్పించుకుంటున్నారు. నెల రోజులు ఇక్కడే ఉండి ముఖ్యమైన బాధ్యతలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికే కొందరు అభ్యర్థుల సొంత అనుయాయులు ఎన్నికల పనులు చూసుకుంటుండగా ఆయా పార్టీల్లోని ద్వితీయశ్రేణి నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇద్దరిని సమన్వయం చేసేందుకు అభ్యర్థులు, నాయకులు నానా తంటాలు పడుతున్నారు.

### నియోజక వర్గాలకు చేరిన బంధు గణాలు

ఎన్నికల్లో పోటీ చేయడం

6లో

# యాక్టివ్ మోడ్‌లోకి వైఎస్ షర్మిల

## - పాలేరు నుంచే పోటీ - 50 చోట్ల సభలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికలకు మరో నెల రోజుల సమయమే ఉండటంతో పార్టీలన్ని దూకుడు పెంచాయి. అభ్యర్థులను ప్రకటించటమే కాకుండా ప్రచారంతో దూసుకుపోతున్నాయి కూడా. అయితే ఇన్ని రోజులు పాదయాత్రతో తెలంగాణ మొత్తం చూట్టేసిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీరా ఎన్నికల ప్రస్తావన వచ్చేసరికి కాంగ్రెస్‌తో పొత్తు అని కొన్ని రోజులు ఒంటరిగానే బరిలోకి అని మరికొన్ని రోజులు కాలయాపన చేసి మధ్యలో సుప్తావస్థలోకి వెళ్లిపోయారు. కట్ చేస్తే ఇప్పుడు

6లో

# నామినేషన్ల ఘట్టానికి సర్వం సిద్ధం

## - నేడు ఉదయమే నోటిఫికేషన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన మైన నామినేషన్ ల పర్వం శు క్రవారం నుంచి ప్రారంభం కానుంది. అభ్యర్థులు నామినేషన్ లు వేసేందుకు మూడో తేదీ నుండి 10 తారీకు వరకు అవకాశం ఉంది. అన్ని నియోజకవర్గాల్లో యంత్రాంగం నామినేషన్ ప్రక్రియ కు జిల్లా వ్యాప్తంగా నామినేషన్ సెంటర్ లను సిద్ధం చేసింది. రెవెన్యూ ,పోలీస్ శాఖ వారి సమన్వయం తో పటిష్ఠమైన భద్రత తో నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

6లో

# మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి

## - ఆ ప్రాజెక్టే కేసీఆర్‌ను బలి తీసుకుంటుంది

- కేసీఆర్ అంటే.. కాళేశ్వరం కరప్షన్ రావు
- నాసిరకం పనులతో లక్ష కోట్ల ప్రజాధనం వృథా
- కేంద్ర సహకారంతో కాంగ్రెస్ నాయకులపై ఐటీ దాడులు చేయిస్తున్న కేసీఆర్



**కాళేశ్వరం (ప్రశ్న న్యూస్)** మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి వచ్చిందని కోట్లాది రూపాయల అవినీతితో కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ బలితీసుకుంటే ఇప్పుడు ఆ ప్రాజెక్టే కేసీఆర్‌ను బలి తీసుకుంటున్నదని టీపీసీసీ అధ్యక్షుడు

6లో

ప్రజాప్రశ్న
హైదరాబాద్, శుక్రవారం 3, నవంబర్, 2023

# పది సంవత్సరాలు అవినీతితో పాలించిన బీఆర్ఎస్ పార్టీని ఓడించండి

**: డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**కొందరి పాలైన తెలంగాణను అందరి తెలంగాణ గా మార్చే అవకాశం వచ్చింది**

**సిరిసిల్ల సింహగర్జన బహిరంగ సభ విజయవంతం**

**ముదిరాజుల ముద్దుబిడ్డలు 2 కోట్లు ఇస్తామన్న అమ్ముడుపోలేదు**

**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** సిరిసిల్ల సింహగర్జన బహిరంగ సభ పిట్టల భూమేష్ ముదిరాజ్ ను సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకొనుటకు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల సింహగర్జన బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాటతో ప్రసంగాన్ని మొదలుపెట్టారు.

"ఊరుమనదిరా! ఈ వాడమనదిరా!
పల్లె మనదిరా! ప్రతి పనికి మనంరా!
సుత్తి మనది! కత్తి మనది
పలుగుమనది! పార మనది
బండి మనదిరా! బండెడ్లు మనయిరా!
దొర యెందుకురో! దొరతనమెందుకురో %--% నడుమ
దొర యెందుకురో దొరతనమెందుకురో%ౘా%.." అని గొప్ప పాట రాసిన గూడ అంజయ్య జన్మదినమని యాది చేశారు. గూడా అంజన్న ఆసుపత్రి పాలైతే ఒక్కరోజు కూడా కనీసం ఫోన్ కూడా చేయలేదన్నారు. కెసిఆర్ ఒక పాస్ పోర్ట్ బ్రోకర్, నకిలీ కరెన్సీ దందాలో కాచిగూడ పోలీస్ స్టేషన్ లో నిందితుడిగా ఎఫ్ఐఆర్ ప్రూఫ్ చేయబడ్డ దొంగ. ఈయాల తెలంగాణ ప్రజలు ఈ దొంగల కట్టు కథలు, పిట్టకథలు విని ఓట్లేసి అధికారంలో కూర్చోబెడితే, 1,15,000 వేల కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినట్టు నమ్మించి దాని గంగలో ముంచిన దుర్మార్గుడు కెసిఆర్, సరస్వతీ బ్యారేజ్ నుంచి కూడా లీకులైతున్నాయని వార్త వచ్చింది,
మిషన్ భగీరథ లీకు, లిక్కర్ లీకు, పరీక్షల లీకు, లీకుల వీరులను పీకి పారేయాలి అన్నారు. తెలంగాణలో ప్రజలందరూ కలవకుంట్ల కలుపు మొక్కలను పీకి పారేయాలి అన్నారు. తెలంగాణ ప్రజల కష్టార్జితాన్ని తాకట్టుపెట్టి వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని,1,15,000 వేల రూపాయల భారీ కుంభకోణానికి స్కెచ్ వేసిన కెసిఆర్ ను ఓడిస్తే రెస్ట్ తీసుకుంటానన్నాడు. రెస్టు తీసుకొనిస్తామా. నీ ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుండి ఎట్లయితే నువ్వు హైదరాబాద్ నుండి ములుగు ములుగు నుండి జగదేవ్ పూర్ అక్కడికి రోడ్డు వేసినవ్ కదా. బిడ్డ అక్కడనుండి రోడ్డు వేస్తాం. చర్లపల్లి సెంట్రల్ జైలుకి పంపించే సమయం ఆసన్నమైంది దానికి పునాది సిరిసిల్ల నుండే వేస్తున్నాం. ముదిరాజులను ఘోరంగా అవమానించినవ్ ఒక్కరికి కూడా టికెట్ ఇవ్వలేదు. నువ్వు ముదిరాజులను ఎంత హింసించినవో హుజరాబాద్ ఎలక్షన్ లోనే అర్థమైంది. ఒక్కడే ఎమ్మెల్యే ఉన్నాడు ఈటెల రాజేందర్ ఆయన ఏ పార్టీలైనా ఉండని, ఒక్క శాతం కూడా లేని వెలమ దొరలు16 సీట్లు ఇచ్చుకున్నారు. ముదిరాజులు 40 లక్షల మంది ఉన్నారు. ఒక్క ఎమ్మెల్యే ఉన్నాడు అసెంబ్లీలో ఆ ఒక్క ఎమ్మెల్యే ను ఒడగొట్టడానికి దళిత బంధు ఆ బందు అని డ్రామాలు చేసి, 80 మంది ఎమ్మెల్యేలను కుసోపెట్టి, 500 నుండి 600 రూపాయల కోట్లు ఖర్చుపెట్టి ఒడగొట్టాలని చూస్తే మా జనబలం ముందు నీ ధన బలం ఓడిపోయింది. బహుజన్ సమాజ్ పార్టీ గొప్ప చరిత్ర ఉన్న వ్యక్తులను అభ్యర్థులుగా నిలబట్టబోతుంది. తెలంగాణ బీసీ సమాజానికి హామీ ఇచ్చింది. మీకు ఏ పార్టీలు ఇచ్చినా ఇవ్వకపోయినా మీ జనాభా నిష్పత్తి ప్రకారం తెలంగాణలో బీసీ సమాజానికి కనీసం 60 సీట్లు ఇస్తామని ప్రకటించిన ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ. 60 సీట్లలో 20 మంది బీసీ బిడ్డలు ఉన్నారు. ప్రపంచ ప్రఖ్యాత గాంచిన సైంటిస్ట్ గోలి మోహన్ మున్నూరు కాపు, ముదిరాజుల ముద్దుబిడ్డ పిట్టల భూమేష్ కు టికెట్ ఇచ్చాం. సబ్బండ వర్గాల బిడ్డలకు టికెట్ ఇచ్చాం. ట్రాన్స్ జెండర్లను కూడా నిలబెట్టినం. ఈ సమాజం అయితే ట్రాన్స్ జెండర్ లను చూసి చీదరించుకుంటదో. 2000 సంవత్సరాల సంవత్సరాల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అన్ని వర్గాలను కలుపుకొని పోయే పార్టీ. మీలాగా



ప్రజల సొమ్మును దోచుకునే పార్టీ కాదు. కుట్రలను చేసుకునే పార్టీ కాదు. ఈరోజు సభ ఏర్పాటు చేసుకున్న గ్రౌండ్ కోసం ఇక్కడి బిఎస్పి నాయకులు వీరోచితంగా పోరాడారు. గ్రౌండ్ వాడుకుంటే అభ్యంతరం లేదు అని ప్రిన్సిపాల్ అంటే మున్సిపల్ కమిషనర్ కేటీఆర్ తొత్తు అవసరం లేదు మేము ఇవ్వము కేటీఆర్ ను అడిగి ఇస్తామని అంటాడు. కేటీఆర్ ఎవ్వడు, నువ్వు ప్రజల మనిషివా కేటీఆర్ మనిషివా మున్సిపల్ కమిషనర్. ఈ దొంగల తొత్తులు ఎలక్షన్ డ్యూటీ లో ఉన్నారు. మరోసారి ఈ దొంగలను అంగబెట్టి అధలం ఎక్కించాలి. మన తెలంగాణ ప్రజలను అంధకారంలోకి నెట్టడానికి అధికార మద్దతు మదమెక్కిన ఈ దొంగలను మరోసారి అధలం ఎక్కించాలని కోవట్రులుగా పెట్టుకున్నారు. ఆ కోవాటులకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఈ సభను ఏర్పాటు చేశారు.

### ముదిరాజుల ముద్దుబిడ్డలు 2 కోట్లు ఇస్తామన్న అమ్ముడుపోలేదు

బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా ఉన్న పిట్టల భూమేష్ వెనుక మీరు వెళ్ళవద్దు అని 2 కోట్లు ఇస్తానంటే ముదిరాజు ముద్దుబిడ్డలు అమ్ముడు పోలేదు. మీ రెండు కోట్లు వద్దు 200 కోట్లు వద్దు 2000 కోట్లు వద్దు. మీ రెండు తోకలు కట్ చేస్తాం బిడ్డ అని బహుజన్ సమాజ్ పార్టీ వెంట ఉన్నారు. ఓ తెలంగాణ బహుజన సమాజమా రెండు కోట్లకు మా ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టమని ముదిరాజులు ఎలాగైతే అన్నారు అన్ని వర్గాల ప్రజలు కూడా అదే పని చేయాలి.

## హీమోఫిలియా బాధితులకు 16లక్షల విలువైన ఉచిత మందుల పంపిణీ

**మీ సేవలకు హ్యాట్సాఫ్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ )** హీమోఫిలియా (బీ) వ్యాధిగ్రస్తులకు 16లక్షల విలువైన ఫ్యాక్టర్ 9 ఇంజక్షన్‌లను హైదరాబాద్ హీమోఫిలియా సోసైటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లోని లిటిల్ స్టార్ అండ్ షీ హాస్పిటల్ లో హీమోఫిలియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేతృత్వంలో నిర్వహిస్తున్న హీమోఫిలియా ట్రిట్‌మెంట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ప్రముఖ హీమోటాలజీ వైద్య నిపుణులు డాక్టర్ రమణ చేతుల మీదుగా 120మంది వ్యాధిగ్రస్తులకు అందించారు. ఒక్కో వ్యాధి బాధితుడికి అతి ఖరీదైన 12000యూనిట్ల పరిమాణం గల రెండు ఇంజక్షన్‌లతో పాటు ఫిజియోథెరిఫి కిట్లను అందించారు. ఇంటాస్ ఫౌండేషన్ అనే సంస్థ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా 16లక్షల విలువైన ఫ్యాక్టర్ 9 ఇంజక్షన్‌లు, ఫిజియోథెరిఫి కిట్లను హైదరాబాద్ హీమోఫిలియా సోసైటీకి అందించింది. ఈ సందర్భంగా హీమోటాలజీ వైద్య నిపుణులు డాక్టర్ రమణ మాట్లాడుతూ హీమోఫిలియాపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్యచికిత్స సకాలంలో తీసుకోవాలని సూచించారు. హీమోఫిలియా బాధితులు క్రమం తప్పకుండా ఫిజియోథెరిపి చేయించుకుంటూ ఉపశమనం పొందడంతో పాటు అంగవైకల్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ ఫిజియోథెరిపి వైద్య నిపుణులు డాక్టర్ ఉదయ్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటాస్ ఫౌండేషన్ ప్రతినిధి కరుణాకర్ హైదరాబాద్ హీమోఫిలియా సోసైటీ అధ్యక్షులు చంద్రవేఖర్, జాయింట్ సెక్రటరీ వంశీకృష్ణ ప్రతినిధులు వాసు విహార్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## సీ ఆర్ ఓ ఆధ్వర్యంలో వినియోగదారులకు అవగాహన సదస్సు కార్యక్రమం



**జన్నారం(ప్రశ్న న్యూస్)** కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజషన్ జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మ ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరిబాబు సూచనల మేరకు బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో వినియోగదారులకు హక్కులకు సంబంధించిన అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కిరణ్ కుమార్ మాట్లాడుతూ 1986 లో వినియోగదారుల హక్కుల చట్టం మన దేశంలో అమలులోకి వచ్చిందని అన్నారు. దీని పై అవగాహన లేకుండా చాలామంది వినియోగదారులు నష్టపోతున్నారని అన్నారు. ముఖ్యంగా నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు, ఎరువులు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు వంటి వాటిలో అనేక రకాలుగా వినియోగదారులు మోసపోతున్నారని వివరించారు. వినియోగదారులు ఏ వస్తువైనా కొనుగోలు చేస్తే ఆ వస్తువు సేవకు నష్టం వాటిల్లినప్పుడు కన్స్యూమర్ కోర్ట్ ను సంప్రదించవచ్చునని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో మంచిర్యాల జిల్లాలో అన్ని మండలాల్లో సీ ఆర్ ఓ కమిటీలు వేస్తామని కిరణ్ కుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు దొమ్మటి కిరణ్ కుమార్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ లశెట్టి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేడ నరేష్, ఉపాధ్యక్షులు కోడి సృజన్, కార్యదర్శి మగ్గిడి తిరుపతి, కార్యవర్గ సభ్యులు నరేష్, శ్రీనివాస్ రాథోడ్, ప్రణయ్, రవి, నర్సయ్య, మహేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డి ని గెలిపించుకుంటాం

**: మేడ్చల్, మల్కాజిగిరి, న్యాయవాదులు**



కాప్రా ( ప్రశ్న న్యూస్)మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కోర్టుల న్యాయవాదులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్ హాజరై రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమావేశం పోస్టర్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర చాలా కీలకమైందని, కెసిఆర్ ఏ పిలిపిచ్చినా స్వచ్ఛందంగా ముందుకొచ్చి తెలంగాణ కోసం పోరాడారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయవాదుల సంక్షేమం కోసం కేసీఆర్ 100 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధిలో అగ్రభాగాన నిలుస్తుందని అందుకు న్యాయ వాదులందరూ కలిసి బిఅర్ఎస్ పార్టీకి ఓటేసి కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని బండారి లక్ష్మారెడ్డి కోరారు.న్యాయవాదులకు అన్నివేళలా అండగా నిలిచినటువంటి కేసీఆర్, కారు గుర్తుకు ఓటేసి ఉప్పల్ నియోజకవర్గం నుండి బండారి లక్ష్మారెడ్డి ని, మల్కాజిగిరి నుండి మర్రి రాజశేఖర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి బహుమతిగా ఇస్తాం అంటూ న్యాయ వాదులందరూ తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ సమావేశంలో మాజీ బార్ అధ్యక్షులు యాదగిరిరావు, రవికాంత్,సుధీర్ కుమార్, ఖలీల్ బాయ్, వైస్ ప్రసిడెంట్ కిరీటి రెడ్డి, బార్ స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రెటరీ సునీతా రాజ్ , న్యాయవాదులు రవికాంత్ సుధీర్ కుమార్ లక్ష్మీనరసయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధీటి మల్లయ్య గంగపుత్ర జన్మదిన వేడుకలు

**మల్లయ్యకు పలువురు మంత్రుల పుట్టినరోజు శుభాకాంక్షలు**

**మత్స్య భవన్ వేడుకలో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్లు**

**శుభాకాంక్షలు తెలియజేసిన పిట్టల, బాలరాజ్ యాదవ్, పల్లెల**

**హైదరాబాద్( ప్రశ్న న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్ దీటి మల్లయ్య జన్మదినం సందర్భంగా ఉదయం మంత్రులు కేటీఆర్, మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్మిక ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మారావు, మల్కాజ్ గిరి భారాస అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ భారాస అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లయ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గంగపుత్రుల సంక్షేమం , అభివృద్ధి కోసం మల్లయ్య కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.



**వైస్ చైర్మన్ మల్లయ్య ఛాంబర్ లో వేడుకలు..**

అనంతరం తెలంగాణ మత్స్య సహకార సమాఖ్య చైర్మన్ పిట్టల రవీందర్, గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, కల్లు గీత కార్మిక సంఘాల సమాఖ్య చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ మత్స్య భవన్ లోని వైస్ చైర్మన్ ఛాంబర్ లో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీటి మల్లయ్యను ఘనంగా శుభాభినందనలు తెలియజేశారు. అనంతరం సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర ఐక్య కార్యాచరణ సమితి కన్వీనర్ కైరంకొండ యాదగిరి, రాష్ట్ర గంగపుత్ర నాయకులు అనుమాస అశోక్, ఇటికెల సతీష్ కుమార్, పాక మధుసూదన్, నరహరి, రఘు దేషబోయిన, షేక్ పేట్ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, మహేష్, బాలాజీ, దేవేందర్ తదితరులు హాజరయ్యారు.



## ఇక నామినేషన్ల పర్వం షురూ..!!

**- ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్లు నేటినుండి ప్రారంభం**

**- నిబంధనలను పాటించకుంటే నామినేషన్ తిరస్కర**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) శాసనసభ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల పర్వం నేటి నుంచి ప్రారంభంకానుంది. నియోజకవర్గ కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నవంబరు 3 నుంచి 10 వరకు వారం రోజుల పాటు నామినేషన్ల ప్రక్రియ కొనసాగనున్నది. ప్రతీరోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారు. అభ్యర్థులు నామినేషన్ల సమర్పణలో ఎన్నికల నియమావళిలో సూచించిన నిబంధనల మేరకు నడుచుకోవాలని లేదంటే తిరస్కరణ తప్పదని రిటర్నింగ్ అధికారులు చెబుతున్నారు.

**- అభ్యర్థితో పాటు నలుగురికే అవకాశం.!**

నామినేషన్ కేంద్రాలకు వెళ్లడానికి అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే అవకాశం కల్పిస్తారు. రిజిష్టర్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు వారిని ప్రతిపాదించే వారి వివరాలు (ఓటరు క్రమసంఖ్య, పోలింగ్ బూత్) నమోదు చేసుకుని సంతకం తీసుకుంటే సరిపోతుంది. అధికారులు వారి సంతకాలు సరైనవో కావో విచారణ చేస్తారు. ఇక అభ్యర్థి ఇతర నియోజకవర్గానికి చెందితే తన పోలింగ్ బూత్, ఓటరు క్రమసంఖ్య వివరాలను అక్కడి ఆర్వోచే ధ్రువీకరించి అందజేయాలి.

**- ఎప్పుడు తిరస్కరిస్తారంటే.!**

అన్ని వివరాలు పూరించకుండా అసంపూర్తి సమాచారం ఇచ్చినప్పుడు, సంతకం మరిచిపోయినప్పుడు, బీ-ఫాం దక్కకపోతే అభ్యర్థి నామినేషన్ను తిరస్కరించే అవకాశం ఉంది..

## పీఎం సాయి గంగపుత్రకు ముల్లు గుచ్చినా మైనంపల్లిదే బాధ్యత

**బీజేవైఎం జాతీయ ట్రెజరీకి మైనంపల్లి బెదిరింపులు**

**ఇప్పటికే సాయి హత్యకు రెక్కీ నిర్వహించిన అనుచరులు**

**సాయికి హాని తలపెట్టొద్దన్న**

**అఖిల భారత గంగపుత్ర మహాసభ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మల్కాజిగిరి శాసనసభ్యుడు, కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు దూకుడు తగ్గించుకోవాలని అఖిల భారత గంగపుత్ర యువజన మహాసభ తెలంగాణ అధ్యక్షుడు కల్లెడ నరేష్ గంగపుత్ర సూచించారు. ఈ మేరకు పీఎం సాయికి ముల్లు అంటినా మైనంపల్లిదే బాధ్యత అని అన్నారు. రాజకీయంగా ఉండే విభేదాలను రాజకీయంగా ప్రజల్లో ఎండగట్టాలని , హత్యలకు రెక్కిలు నిర్వహించడం ఏం పద్ధతిని నిలదీశారు.

**సాయితో వైరాన్ని విరమించాలి..**

గంగపుత్ర కులం రాజకీయంగా ఎదుగుతున్న దశలో యువ నాయకుడిని హత్య చేస్తామని , రెక్కీ నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇంతటితో రాజకీయ వైరాన్ని వదిలేయని, వ్యక్తిగతంగా సాయి మీద కక్ష పూరితంగా వ్యవహరించడం మానుకోవాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీకి కోవర్టుకు టికెట్ కేటాయించడం సరికాదు...!!!

## బీసీ నాయకులకు కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపించుకోవడం పక్క

## కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్లగారి శ్రీనివాస్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామంలో కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్లగారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ నాయకులకు మాత్రమే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు కేవలం బిఆర్ఎస్ పార్టీకి కొమ్ములు కాస్తున్న డబ్బుల అహంకారంతో ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకోవడం బిఆర్ఎస్ పార్టీకి కోవర్ట్ గా పనిచేస్తూ ఇది సిగ్గుచేటు అని కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్లగారి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పటినుండి కార్యకర్తలకు అండదండగా ఉంటూ ప్రతి కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా ముందుండే నాయకులు టీపిసిసి ఉపాధ్యక్షులు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్, టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రవీందర్ రెడ్డి, ఇలాంటి సీనియర్ నాయకులను వదిలిపెట్టి మరో కొత్త అభ్యర్థిని ప్రకటించడం సిగ్గుచేటు అని వారు తెలిపారు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి కేవలం కొందరి కాంగ్రెస్ నాయకుల సహాయంతో గ్రామ గ్రామాల తిరుగుతూ కుటుంబానికి రెండు మూడు వేలు ఇస్తూ పోతుంటే అతను ఒక నాయకుడా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు ఇప్పటికైనా ఏఐసీసీ గాని రాష్ట్ర టీపిసిసి గాని పునరా ఆలోచన చేసి నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని బీసీ నాయకులకు ఎవరికి టికెట్ కేటాయించిన వారిని భుజాలపై వేసుకొని గెలుపు దిశగా ముందుకు సాగుతామని అలాగే భారీ మెజార్టీతో గెలిపించుకోవడం పక్క అని కౌడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు యెల్లగారి శ్రీనివాసరెడ్డి తెలిపారు, నర్సాపూర్ నియోజకవర్గం అంటేనే కాంగ్రెస్ పార్టీ కంచుకోట ఆ కంచుకోట, బద్దలు కొట్టడం ఏ పార్టీ తరం కాదని వారు తెలిపారు మొన్న మెదక్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు విచ్చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గె టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నర్సాపూర్ లో విజయభేరి సభ నిర్వహించ పోవడం చాలా దురదృష్టకరం, దీనికి మూల కారణం అభ్యర్థి లోపమా అని అనుమానాలు కలుగుతుంది మొదటి సభను విజయవంతం చేయలేని నాయకుడు పార్టీని ఎలా గెలిపిస్తాడు అని కౌడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు యెల్లగారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు దర్జరాజు చిన్న ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పి ఎస్ ఎస్ డైరెక్టర్ మల్లేశం, నర్సాపూర్ నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఆంజనేయులు , కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా యువజన నాయకుడు శివ ప్రసాద్ గౌడ్ , కొల్చారం మండలం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు నవీన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో గుర్తింపు వచ్చాక ఒక ఎత్తుఆ తర్వాత మరో ఎత్తు

### గుర్తింపు తెచ్చిన వారినే దూరం పెడుతున్న వైనం

### అవేదన వ్యక్తం చేస్తున్న

### మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దర్జీ రాజు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) గ్రామంలో రాజిరెడ్డి అంటే ఎవ్వరికీ తెలియని సమయంలో తన సొంత గ్రామంలో బస్టాండ్ నిర్మాణానికి ఎంతో మంది దాతలు వచ్చిన నిరాకరించి అవుల రాజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత కలిపించి గ్రామంలో బస్టాండ్ నిర్మించారులికానీ ఇప్పుడు గుర్తింపు తెచ్చిన వారినే దూరం పెడుతున్నారు గ్రామం అభివృధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని దానికి అందరం కలిసి పోరాడాలని,కనుమరుగైన కాంగ్రెస్ పార్టీనీ తనదైన శైలితో మెరుగుపరచుకుని యువ బలంతో తనను నమ్మిన ప్రజలకు సామాజిక సేవలు అందిస్తూ తన ధైర్యమే తనకు పెట్టుబడిగా పెట్టీ గ్రామస్థులకు అండగా నిలుస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తానని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయం అని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దర్జీ రాజు వ్యక్తం చేస్తున్నారు.

# స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ ఎగ్జామ్ పై అవగాహన సదస్సు..!

### - విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ కు శిక్షణ





జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు నందు మండల విద్యాశాఖ అధికారి జి. వెంకట్ ఆధ్వర్యంలో గురువారం స్టేట్ ఏడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే (%ూజూూా%) ఎగ్జామ్ పై ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ కు అవగాహన సదస్సు నిర్వహించి శిక్షణను ఇచ్చారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వెంకట్ మాట్లాడుతూ 3వ తారీకు అనగా నేడు శుక్రవారం సర్వే స్కూల్స్ జరగబోతున్న స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే ఎగ్జామ్స్ మండలంలో ఉన్నటువంటి. సర్వే పాఠశాలల్లో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే ఎగ్జామ్ ను కండక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు, ఈ ఎగ్జామ్ అవగాహన సదస్సుకు, కాకర్ల గెజిటెడ్ హెచ్ఎం నోడల్ అధికారి సంజీవరావు, మండల రిసోర్స్ పర్సన్ పి.వెంకటేశ్వర్లు, వివిధ సర్వే (%ూజూూా%) పాఠశాలల ఉపాధ్యాయులు, మరియు సీఆర్పీలు పాల్గొనడం జరిగిందని తెలిపారు.

# కారు మనదే సర్కారు మనదే

### -ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

### - కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడో సారి హ్యాట్రిక్ విజయం ఖాయమని హైదర నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని హైదర నగర్ గ్రామంలో చేపట్టిన ఎన్నికల ప్రచారాన్ని స్థానిక



నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అంతకు ముందు హైదర నగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ మేరకు కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు వివరిస్తూ ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు జరగాలంటే మళ్ళీ ఎమ్మెల్యేగా అరేకాపుడి గాంధీని మళ్ళీ ఒకసారి అవకాశం కల్పించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్,నాయకులు నక్క శ్రీనివాస్,సాద బాలయ్య,సాద దానయ్య,ఎంఎ ఖదీర్,సాద రమేష్,మాధవి,లత,స్వప్న రెడ్డి,విమల, జుబెద, అశ్రఫ్ బిన్ హాది,సత్తార్,దారుపల్లి అనిల్, యాసిన్,పర్వీన్,బిజాన్ బీ, సద్దాం,ముజిబ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరబాద్ జిల్లా టీపీసిసి ప్రచార కమిటీ కోఆర్డినేటర్ గా శ్రీరామ్ శివకుమార్ నియామకం



తార్నాక (ప్రశ్న న్యూస్) తెలంగాణ జాయింట్ ఆక్షన్ కమిటి లో తాను చేసిన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ తనకు ఒక గొప్ప బాధ్యత అప్పగిస్తూ తనను హైదరబాద్ జిల్లా టీపీసిసి ప్రచార కమిటీ కోఆర్డినేటర్ గా నియమించినందుకు గాను కాంగ్రెస్ పార్టీకి నాయకులు టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, మాజీ ఎంపీ మధు ఎస్కే గౌడ్ లకి కృతజ్ఞతలు తెలియజేశరు శ్రీరామ్ శివకుమార్.. గురువారం తార్నాకలో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి ఎల్లప్పుడూ సేవ చేస్తానని హైదరాబాద్ జిల్లా నియోజకవర్గంలో నీ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తూ పార్టీ నీ గెలిపించి కుంటానని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన చాలా దుర్మార్గంగా, అరాచకంగా, కొనసాగుతుందని, ప్రజల హక్కులను కాలరాస్తూ, దోపిడీ పాలన కొనసాగుతుందని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగంలోని హక్కులు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల కాలంలో ధరణి పేరుతో ఘరానా మోసం చేసిందని ఉచిత ఉచిత పథకాల పేరుతో రాష్ట్రాన్ని దోచేశారని విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి నిరుద్యోగాన్ని పెంచి పోషించి విద్యార్థులు రైతుల ఆత్మహత్యలను పెంచి పోషించింది అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం భూ దందాలకు పాల్పడుతూ హైదరాబాదులో సామాన్యులు గజం జాగా కూడా కొనలేని పరిస్థితిని టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ దోపిడి పాలన అంతం చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటేనే రాష్ట్రంలో పాలన ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు.

# కెసిఆర్ బీమా.. ఇంటింటికి ధీమా ఆలోచించి ఓటేస్తే అభివృద్ధి బాటలో నర్సాపూర్

### నర్సాపూర్ బిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి.ఎమ్మెల్యే మదన్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన నర్సాపూర్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే మదన్ రెడ్డి కొల్చారం మండలంలోని కొంగోడు, జలాల్పూర్, పోతిరెడ్డిపల్లి అంసాన్ పల్లి, వసురం తాండ, వెంకటాపూర్, పోతం శెట్టిపల్లి, అప్పాజీపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ప్రచారంలో భాగముగా పైతర గ్రామానికి చెందిన కాంగ్రెస్ సర్పంచ్ వెల్మ కన్న సంతోష ఎల్లేశం వార్డు మెంబర్ జుజ్జుల రైతయ్య సొసైటీ డైరెక్టర్ జీవన్ 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు రవితేజ రెడ్డి మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి నర్సాపూర్ టిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి సమక్షంలోబిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి నర్సాపూర్ అసెంబ్లీ బి.ఆర్.ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ఏ ప్రభుత్వంలో కూడా చేపట్టలేదని రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లు గర్భిణీలకు పోషకాహారం కెసిఆర్ కిట్టు ఉచితంగా 24 గంటల కరెంటు వరి కొనుగోలు కేంద్రాల రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా, సౌభాగ్య లక్ష్మి, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం మొదలైన పథకాలను బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు అవుతాయని అన్నారు ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీ తరపున నర్సాపూర్ అసెంబ్లీ అభ్యర్థిగా నిలిచిన సునీత లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించగలరని ప్రజలను కోరారు.

కార్యక్రమంలో ఎంపీపీ మంజులా కాశీనాథ్ జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి సర్పంచులు మంజుల సత్యనారాయణ గౌడ్, మన్నె శ్రీనివాస్ మోతి పాండు, కర్రె లక్ష్మయ్య, నెల్లికిష్టయ్య గడ్డమీది నాగరాణి నర్సింలు చలం లక్ష్మీ యాదగిరి గోదావరి ఉమా రాజా గౌడ్ ఎంపీటీసీలు ఉదయ వేమారెడ్డి, భాగ్యలక్ష్మి సిద్ధిరాములు ఎల్లేశం, అరుణ కృష్ణ గౌడ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ యువజన అధ్యక్షులు సంతోష్ రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్, మాజీ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు నాయిని వెంకట్ గౌడ్ కొల్చారం మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ రవీందర్ కొల్చారం మండలం టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు కొమ్ముల సురేష్ గౌడ్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి కేటీఆర్ ను కలిసిన జంటనగరాల కాపు సంఘాల నాయకులు



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) బేగంపేట్ లోని ప్రగతి భవన్ లో మున్సిపల్ మరియు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ను జంటనగరాల కాపు సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కాపు సంఘము నాయకుడు అరవ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో జంటనగరాల కాపు సంఘాల నాయకులు, బిఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర రావు , కోటీల శ్రీహరి ,భగవాన్ , పరస పరమేశ్వరావు, సమ్మెట ప్రసాద్ ,చందు జనార్ధన్, ప్రభాకర్ రావు ,ఎస్వీ రావు, పద్మ ప్రసాద్ ,ఠాగూర్ , ఏసుబాబు ,చలువాది రవి , వెంకటరమణ , తదితరులు పాల్గొన్నారు..

# వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఖరారు ఎప్పుడో.??

### - ఎక్కడ నలుగురు కలిసినా రాందాస్ నాయక్ గురించే చర్చ.



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విషయంలో జోరుగా చర్చ జరుగుతుంది. ఎక్కడ నలుగురు ఉన్న ఫలానా అభ్యర్థి అయితే వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుస్తుంది అనే చర్చ ప్రతి గ్రామంలో జరుగుతుంది. ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం కొంతమంది మంది పోటీ పడుతున్నారు. వీరిలో కొందరు వేరే పార్టీల నుంచి పోటీ చేసి ఓడిన వారు, కొందరు, పార్టీలో మొదటి నుండి కొనసాగుతున్నారు. వారిలో వైరా నుండి టికెట్ ఆశిస్తున్న మాళోత్ రాందాస్ నాయక్ గత పది సంవత్సరాలుగా అధికారం లేకపోయినా పార్టీని నమ్ముకొని కార్యాకర్తలకు అండగా ఉంటున్నాడని రాష్ట్రవ్యాప్తంగా పేరు సంపాదించారు. విద్యావంతుడే కాక రాజకీయ పరిజ్ఞానం కలిగి ప్రజా సమస్యలపై స్పందించగలరు అనే నమ్మకంతో ప్రజలు ఉన్నారు. ముఖ్యంగా వైరా నియోజకవర్గంలో టికెట్ పొందాలంటే బట్టి విక్రమార్క ఆశీస్సులు తప్పనిసరి ఇవి కూడా ప్రస్తుతం రాందాస్ నాయక్ కి ఉన్నాయి. అటు రేవంత్ రెడ్డి కూడా రాందాస్ కే సపోర్ట్ గా ఉన్నారు. నియోజకవర్గంలో టీడీపీ ఓటు బ్యాంకు కూడా కలిసి వచ్చే అవకాశం. రాందాస్ కి వుంది,లోకల్ నాయకుల అండ, కూడా రాందాస్ కే ఉండడం అతనికి కలిసి వచ్చే అంశంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. వైరా నియోజకవర్గంలో బాలాజీ నాయక్, రాంమూర్తి నాయక్, విజయబాయ్ లు కూడా టికెట్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు, నియోజకవర్గ ప్రజల ఎదురుచూపులకు మోక్షం ఎన్నడో? అభ్యర్థి ప్రకటన ఎన్నడో? త్వరగా అభ్యర్థిని ప్రకటించాలని, వైరా టికెట్ రాందాస్ నాయక్ ఇస్తే అధిక మెజార్టీతో విజయం సాధిస్తాడని నియోజకవర్గ ప్రజల మాట..

# కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన

### పైతర గ్రామ సర్పంచ్ సంతోష ఎల్లేశం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ సంతోష ఎల్లేశం ఆధ్వర్యంలో సుమారు 50 మంది పైగా నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో ఆహ్వానించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంతోష ఎల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కృషి చేసిన కొల్చారం మండలంలోని ఏకైక కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత కూడా పార్టీలో నాకు సముచిత స్థానం కల్పించలేదు కావున మనస్థాపానికి గురై మెదక్ జిల్లా యువజన నాయకుడు రవితేజ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాడు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని పైతర గ్రామం నుండి భారీ మెజార్టీని ఇస్తామని పైతర గ్రామ సర్పంచ్ సంతోష ఎల్లేశం మీడియాతో తెలిపారు.

### ఎన్నికల ప్రచార రతాలను ప్రారంభించిన

# మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం (ప్రశ్న న్యూస్) మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ కట్ట మైసమ్మ అమ్మవారి సన్నిధిలో ఎన్నికల ప్రచార రతాలను అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అట్టి రథాలను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి మొట్టమొదటి ఎన్నికల కరపత్రాన్ని ఆ కట్ట మైసమ్మ అమ్మవారికి సమర్పించి లెనిన్ నగర్ లో 35వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ సౌందర్య విజయ్ తో కలిసి గడప గడప ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అభివృద్ధి చేశాను ఆశీర్వదించండి కారు గుర్తుకు ఓటెయ్యండి అని అట్టిబస్తీ వాసులకు విజ్ఞప్తి చేశారు.

# మధుయాష్కీతో భేటీ అయిన టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి గౌడ్ తో భేటీ అయిన తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం లో టీజేఎస్ మధుయాష్కి గౌడ్ కి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని టీజేఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మధుయాష్కి గెలుపుకై స్వచ్ఛందంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పలు రకాల రాజకీయ అంశాలపై చర్చించారు.

# దోమల నివారణకు 19 కోట్ల ఖర్చా ? ..కన్నె ప్రకాశ్

- ప్రభుత్వ హాస్పిటల్ ఎందుకు నిర్మించలేదు
- చెరువు పై వాకింగ్ ట్రాక్ వేయడమే అభివృద్ధా..?



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** కూకట్పల్లి నియోజకవర్గం బోయినపల్లి డివిజన్లో ఎమ్మెల్యే కృష్ణారావు ఏం అభివృద్ధి చేశారని బిజెవైఎం కార్యవర్గ సభ్యులు నేత కన్నె ప్రకాష్ నిలదీశారు. ప్రజల కోసం ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించారా? నిరుపేదల పిల్లల కోసం స్కూలు ఏర్పాటు చేశారాని సూటిగా ప్రశ్నించారు?అభివృద్ధి అంటే అర్థం తెలుసామిస్టర్ ఎమ్మెల్యే? బోయిన్ చెరువు బఫర్ జోన్,ఎఫ్ టి ఎల్ ట్యాంక్ పిల్లర్లు ఎక్కడా ? చెరువు చుట్టూ దొచింది ఎవరు? ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా కాజేసి చిరాస్థులు పెంచుకున్న దొంగలను త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ఆయన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.బోయిన్ చెరువు అభివృద్ధి అంటూ దోమల నివారణ చేయడమా? చెరువులో గుర్రపు డెక్కను తొలగించేందుకు 19 కోట్లు ఖర్చు చేయడమా? అని నిలదీశారు. అస్మత్ పెట్ చెరువు వాకింగ్ ట్రాక్ ఇంకా ఎందుకు నిర్మాణం పూర్తి చేయలేదు? దాని వెనుక దాగి ఉన్న ఆంతర్యం ఏంటి అని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో అన్ని అక్రమాలే చేశారని,ప్రజలను మోసం తప్ప మరేమీ లేదని ఆరోపించారు. అభివృద్ధి చేశానని ప్రజలను ఓట్లు అడిగే హక్కు నైతికంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు లేదని పేర్కొన్నారు. అవసరానికి అనుగుణంగా పార్టీలు మారే తత్వం ఎమ్మెల్యేదని ధ్వజ మెత్తారు. కూకట్పల్లి నియోజకవర్గం అభ్యర్థి జనసేన పార్టీకి సంబంధించి అని ఎమ్మెల్యే కార్పొరేటర్ చెప్పడం విడ్డూరమని ఎద్దేవ చేశారు. కూకట్పల్లి నియోజకవర్గం టికెట్ ను బిజెపి అభ్యర్థికే టికెట్ కేటాయించాలని రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు.

# కంటోన్మెంట్ భారసా నేతలతో తలసాని సమీక్ష

- కంటోన్మెంట్ పై మంత్రి తలసాని కన్ను
- ఎన్నికల ప్రచారం పై సమీక్షలి
- అందరు కలిసి పనిచేయాలని దిశా నిర్దేశం
- సాయన్న బిడ్డ లాస్య నందితకు
- సబ్బండవర్గాల సంపూర్ణ మద్దతు
- కంటోన్మెంట్ ఇంటింటా గులాబీ చర్చ



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** కంటోన్మెంట్ నియోజకవర్గంలో విభేదాలు, అంతర్గత కలహాలకు తావు లేకుండా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ప్రచారంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి నేతలను సమన్వయపరిచారు. నేతల్లో ఉన్న అసంతృప్తిని పక్కన పెట్టాలని,ఎన్నికలలో గెలుపు దిశగా పనిచేసే అభ్యర్థి లాస్య నందితను గెలిపించాలని హెచ్చరించారు.సమావేశంలో మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యులు లోక్ నాథ్ నళిని కిరణ్ అనితా ప్రభాకర్ ప్యారసాని శ్యాం కుమార్, మార్కెట్ మాజీ చైర్మన్లు కదిరివన్, శ్రీనివాస్ మార్కెట్ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, సభ్యులు రామకృష్ణ, మీనభాస్కర్,భాస్కర్ ముదిరాజ్, సత్యనారాయణ, సంతోష్,కో-అప్షన్ నెంబర్ నర్సింహా ముదిరాజ్,పింజర్ల మురళి, నిత్యానంద సీనియర్ నాయకులు .

### 4వార్డులో బిఆరెఎస్ పాదయాత్ర

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో గులాబీ పార్టీకి సబ్బండవర్గాలన్నీమద్దతు తెలిపారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందితకు స్వచ్ఛంగా సంపూర్ణ మద్దతు ప్రకటించి స్వాగతం ఫలికారు.పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్లిన అభ్యర్థికి జనం అండగా నిలిచి విజయం మీదే అంటూ ఆశీర్వదించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న బిడ్డ తోడుగా నిలిచి గెలిపిస్తామని హామీఇచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో నాల్గో వార్డ్ లో పాదయాత్ర చేపట్టారు. కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎలక్షన్ ఇంఛార్జ్, బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నగేశ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్, పార్టీ నాయకురాలు నివేదిత ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ల కు సీఎం కేసిఆర్ చేపట్టిన పథకాలు వివరించారు. క్యాంపెయిన్ లో పాల్గొన్నారు.లక్ష్మీనగర్,ఎంఈఎస్ కాలనీ, రైల్వే కాలనీ, ఆకుల నారాయణ కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ గులాబీ పార్టీ కారు గుర్తుకు ఓట్ వేసి లాస్యను గెలిపించాలని సూచించారు.మరోవైపు కేసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు లబ్ధిదారులంతా స్వచ్ఛందంగా ముందుకొచ్చి గులాబీకి పట్టం కట్టెందుకు సిద్ధంగా ఉన్నారని బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్ చెప్పారు.అన్నివర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న గులాబీపార్టీ వెన్నంటే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వినోద్, శ్రీకాంత్, గంగారామ్, అశోక్ కుమార్, రామ్మోహన్, విజయలక్ష్మి, పనస సంతోష్, హ్యాపీ టీమ్ సభ్యులు, పలువురు నేతలు, ఉద్యమకారులు,పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్ పార్టీ

- బీఆర్ఎస్లో చేరుతున్న దుద్దిళ్ల అనుచరులు
- తూర్పులో కారు స్పీడ్కు బేజారైన కాంగ్రెస్
- మంథని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధు



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని నియోజకవర్గంలోని మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్బాబు సొంత ఇలాఖాలో ఎదురుగాలి వీస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో దుద్దిళ్ల సొంతూరు నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్, మాజీ సర్పంచ్తో పాటు పలువురు ప్రజాప్రతినిదులు బీఆర్ఎస్ గూటికి చేరుతున్నారు. కాంగ్రెస్కు, దుద్దిళ్లకు కంచుకోటగా ఉన్న ధన్వాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుండటం దుద్దిళ్ల పట్టు కోల్పోతున్నట్లు తెలుస్తోంది. ధన్వాడ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తోబర్ల వెంకటరమణ కాంగ్రెస్ను వీడి బీఆర్ఎస్లో చేరగా తాజాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ధన్వాడ సర్పంచ్ జంగిలి నరేష్ బీఆర్ఎస్పార్టీలో చేరగా ఆయనకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా గత 30ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్బాబుకు అత్యంత సన్నిహితుడైన వెంకట రమణతో పాటు ప్రస్తుత గ్రామసర్పంచ్ నరేష్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీఎమ్మెల్యే పుట్ట మధూకర్కు మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్లో చేరడం దుద్దిళ్లకు బిగ్ షాక్ తగిలినట్లు అయింది. సొంత ఊరినుంచే కాకుండా కాటారం మండలం నుంచి బారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతుంటంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోతుంది. వారితో పాటు పార్టీ సీనియర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కక్ష సాధింపు,ఐటీ సోదాలు. బండి రమేష్ ఆరోపణలు



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్ )** తెలంగాణ రాష్ట్రములో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కూకట్పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ స్పష్టం చేశారు. రెండు పర్యాయాలు రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ పై ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని ఆయనవివరించారు.టిఆర్ఎస్ అధికారంలో సీఎం కేసీఆర్ మంత్రులు,ఎమ్మెల్యేలు వేల కోట్లు దోచుకుని, ఆర్థికంగా స్థిరపడ్డారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎంతో పాటు మంత్రులు,ఎమ్మెల్యేల ఆస్తులపై విచారణ చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

### సీఎం కేసీఆర్ రాజ శ్యామల యాగం..

సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో తలపెట్టిన రాజశ్యామల యాగం పై ఆయన నోరుమెదుపారు.ద్వాపర యుగం, త్రేతాయుగంలో సనాతన ధర్మం ఆచరిస్తూ చేసే యాగాలు బాగుంటాయి. వాటిని మనం గౌరవించాలి కానీ ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లో రాజశ్యామల యాగం ఎవరి శ్రేయస్సు కోసము తలపెట్టారో జవాబు చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

### కావాలనే కాంగ్రెస్ నేతలపై ఐటీ సోదాలు..

దోచి దాచిన వాళ్లను మరిచి గత పది ఏళ్ల నుంచి అధికారం కు దూరంగా ఉన్న కాంగ్రెస్ నేతలపై కసితో ఐటీ సోదాలు నిర్వహించడం సీఎం కేసీఆర్ విజ్ఞతకే వదిలేస్తున్నామని, భవిష్యత్తులో మా ప్రభుత్వం రానుందని, అప్పుడు దోచిన ప్రతి నాయకుడి నుంచి ప్రతి పైసా వసూల్ చేస్తామని హెచ్చరించారు. ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకుని ఖజానా నింపుకున్నారని స్పష్టం చేశారు. కక్ష సాధింపులో భాగంగానే కాంగ్రెస్ నేతల ఇండ్లపై కావాలని ఐటీ సోదాలు నిర్వహించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు.ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రాన్ని గెలిచి అధికారం చేపట్టి,రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టెందుకు 1000 కళ్ళతో ఎదురుచూస్తున్నారు గుర్తు చేశారు. ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బోయినపల్లి డివిజన్లోని అంజయ్య నగర్,కట్ట మైసమ్మ నగర్ పలు బస్తీలు తిరుగుతూ మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేషనల్ సెక్రటరీ చరిత కొంకన్,కూకట్పల్లి నియోజకవర్గం టీపిసిసి సెక్రటరీ దండుగుల యాదగిరి ,డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి,ఆనంద్, కిరణ్ గౌడ్,శశిధర్,శంషుద్దీన్,శ్రీరాములు,శ్రీను, విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని లో 1994 ను పునరావృతం చేస్తాం

- ఇది డబ్బు మద్యం స్వచ్ఛతకు జరుగుతున్న యుద్ధం
- అత్యవసర విలేకరుల సమావేశంలో
- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ రెడ్డి



మంథని (ప్రశ్న న్యూస్) ఉత్కంఠత మధ్య ఊపిరి పీల్చుకుని మంథని బిజెపి ఎమ్మెల్యే టికెట్ దక్కించుకున్న చంద్రుపట్ల సునీల్ రెడ్డి కి అభినందనలు వెల్లువెత్తాయి.బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తుంది.టికెట్ ప్రకటన వెలువడగానే బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ రెడ్డి అత్యవసర విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ శ్రీపాద రావు పై గెలిచి ఎలా ప్రభంజనం సృష్టించారు. ఇప్పుడు అదే పునరావృతం అవుతుందని నొక్కి వక్కాణించారు.మంథని నియోజక వర్గంలో 288 బూత్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.1999 నుంచి ఎమ్మెల్యేగా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు.తాను కష్టపడి పనిచేస్తే తీరా సమయాయానికి ఎవరో ఒకరు మోసపూరితంగా టిక్కెట్ లాకోవటం జరిగిందన్నారు.గత మూడు సంవత్సరాలుగా తన వ్యక్తిగత అవసరాలు పక్కకు పెట్టి కుటుంబానికి దూరమై బిజెపి పార్టీ కొరకు పని చేశానని అన్నారు. గత పది రోజులుగా టికెట్ వస్తుందో రాదో అని ఉత్కంఠ మధ్య తాను, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పార్టీ కష్టపడి పనిచేసే వారికి గుర్తిస్తుందని చెప్పడానికి తనకు టికెట్ కేటాయించడమే నిదర్శనం అని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి నాయకునికి, కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. మంత్రి నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలు తమ స్వార్ధ ప్రయోజనాలకే తప్ప నియోజకవర్గ అభివృద్ధి గురించి ప్రజల గురించి ఏనాడు ఆలోచించలేదని ఆరోపించారు ఎన్నికల్లో మద్యం, డబ్బు పంచి గెలిచి దోచుకోవడానికి, దాచుకోవడానికి పరిమితం అయ్యారని విమర్శించారు. ఇకనుండి మంథని నియోజకవర్గంలో అలాంటి ఆటలు సాగవని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులపై విసుకు చెందారని అన్నారు. డిసెంబర్ 3న మంత్రి నియోజక వర్గ ప్రజలను ఇన్నాళ్లు మోసం చేసిన పార్టీల నాయకులను స్వాగతం ఖాయమని తేల్చి చెప్పారు. మంథనిలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని మంథని ముఖచిత్రం మారుతుందని అన్నారు. టికెట్ కేటాయింపు విషయంలో సంక్షోభం ఎదురైన ఒక్క కార్యకర్త కూడా చదరలేదని దృఢ నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. బిజెపి సిద్ధాంతపురమైన సైనికునికి టికెట్ కేటాయించడం పట్ల సునీల్ బన్సల్, ప్రకాష్ జగదేకర్, ఈటల రాజేందర్, బండి సంజయ్ లకు సునీల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు మంథని అభివృద్ధి స్వేచ్ఛపూరిత రాజకీయాలు చేయడానికి తాను వచ్చారని అన్నారు 25 సంవత్సరాలుగా దుద్దిల్ల శ్రీధర్ బాబు పుట్ట మధు మంథని కి ఒక్క పరిశ్రమ కూడా లేకపోవడం విచారకరమన్నారు. సంక్షేమ పథకాల్లో మోసాలు చేసి తన అనుయాయులకే డబుల్ బెడ్ రూములు, దళిత బంధు, బీసీ బందు, మైనారిటీ బందు అప్పగించారని ఆరోపించారు. ఇప్పుడు ప్రత్యర్థులు బిజెపిని చూసి భయపడుతున్నారని అన్నారు ఈ నెల 6న పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో కలిసి నామినేషన్ వేయనున్నట్లు వెల్లడించారు నామినేషన్ కార్యక్రమానికి బిజెపి పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి సంజయ్ వస్తున్నట్లు తెలిపారు. వారు నామినేషన్ కార్యక్రమానికి వచ్చి తమకు స్ఫూర్తినిస్తారని ఆశించారు. రాష్ట్రంలో బిజెపి జనసేన పొత్తు కరాలైన పక్షంలో జనసేన నాయకులు కూడా తమకు మద్దతుగా వచ్చి కలిసి పనిచేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈనెల 17న మంథనిలో భారీ బహిరంగ సభ ఉంటుందని దీనికి ముఖ్య అతిథిగా యోగి ఆదిత్యనాథ్ రానున్నట్లు తెలిపారు. బిజెపి జనసేన పొత్తులో భాగంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా వచ్చే అవకాశం ఉందని ఆయనను కూడా ఆహ్వానిస్తామని బిజెపి మంత్రి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ రెడ్డి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్,బోగోజు శ్రీనివాస్, మల్కా మోహన్ రావు పోతర వేణి క్రాంతి కుమార్, బూడిద తిరుపతి, బూడిద రాజు, ఎన్నికల మీడియా ప్రతినిధి బోయిని నారాయణ,మల్లిక్ మహిళా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్

- హొనజిపేట్ సర్పంచ్ భగవాన్ రెడ్డి
- కాంగ్రెస్ లో చేరిక
- ధర్మమే గెలుస్తుంది అంటున్న
- డాక్టర్ భూపతిరెడ్డి





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం హొనజిపేట్ సర్పంచ్ భగవాన్ రెడ్డి తన అనుచరులతో బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో చేరారరు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నెలల నుంచి ఒక రూపాయి కూడా ఇవ్వడం లేదు ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి అడిగినా గాని పట్టింపు లేదు పాలన ఎలా చేయాలి.? పేరుకు సర్పంచి గాని నేను ఏం చేయలేకపోతున్నా అందుకే ఆ పార్టీకి రాజీనామా చేశాను అంతేకాకుండా సఫాయి కార్మికులకు జీతం పెంచారు. కానీ డబ్బులు ఇవ్వడం లేదు ఇలా ఆ సఫాయి కార్మికులు కూడా ఇంటి వద్దకు రావడం జరుగుతుంది. అందుకే మనోవేదనకు గురవుతున్నాను. బిఆర్ఎస్ నాతో ఉన్న నాయకులకు నమస్కరించి చెప్తున్నాను నాకు ఊరు అభివృద్ధి ముఖ్యం కానీ ఇలా అణిగి మణిగి ఉండడం నాకు నచ్చలేదు. కాబట్టి నేను రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరాను అని ఆయన అన్నారు. మున్నూరు కాపు సంఘంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ లో చేరికలు సభలో భూపతిరెడ్డి మాట్లాడుతూ ధర్మమే గెలుస్తుంది ఎంత ఏదైనా నా గెలుపు ఖాయమని నాకు అర్థం అయిపోయింది. ఒకటి టికెట్ తెచ్చుకోవడం రెండోది గెలుపు ఖాయం అయిపోవడం నాకు సంతోషంగా ఉంది. ఆయా గ్రామాలు. హొన్నాజీ పేట్, ఇంద్రనగర్ తాండ, మర్రి తండా, దుబ్బాక, ప్రాజెక్టు రామడుగు తాళ్ల రామడుగు,ధర్పల్లి మండల్ లో భారీ చేరికలు సుమారు 1000 మంది చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపతిరెడ్డి, ధర్పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్,ఇమ్మడి గోపి , సీనియర్ నాయకుడు చెలిమేల నరసయ్య, కొత్తకొండ ఆనంద్, అమీద్,తదితరులు పాల్గొన్నారు.

# చివరికి బీజేపీలో మిగిలేది ఎవరు.?



- కమలదళంలో ఏం జరుగుతోంది
- వలస నాయకులు పార్టీలో ఎందుకు ఇమడలేక పోతున్నారు.
- రోజుకో నాయకుడు పార్టీని వీడుచున్నను ఎందుకు నివారించ లేక పోతున్నారు.
- పరిస్థితి మారకుంటే ఎన్నికల నాటికి బీజేపిలో మిగిలేదెవరు.
- మిగిలిన నాయకులు పోటీకి ముందుకు రాకపోవడానికి కారణమేంటి
- పార్టీ పరిస్థితిని సీరియస్ గా తీసుకోని అధిస్టానం
- పార్టీ దుస్థితికి నాయకుల స్వయక్నతాపరాదమే కారణమా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఎన్నికల సన్నాహాలు ఇంత నిరాశాజనకంగా మారతాయని ఆ పార్టీ క్యాడర్ ఏ మాత్రం ఊహించలేదు. పోలింగ్ కు సరిగ్గా నెల రోజులు సమయం కూడా లేదు. ఈ దశలో పార్టీ సీనియర్లు నాయకులంతా ఒకరి వెంట మరోకరు పార్టీ వీడి వెళ్లిపోతున్నారు. మిగిలి ఉన్నవారు సైతం తాము పోటీ చేసేది లేదని నేరుగా చెబుతున్నారు. పోనీ ఇతర పార్టీల్లో టిక్కెట్లు దొరకని వారు అయిన వస్తారేమో అని అదే పనిగా ఎదురు చూస్తున్నను ఫలితం దక్కడంలేదు. చివరి క్షణం వరకు ఒకరిద్దరు కూడా రావడం లేదు. ఆ వచ్చిన వారికి కూడా గెలిచే సామర్థ్యం ఉందా అని తర్జనభర్జన పడాల్సి వస్తోంది. ఈ పరిణామాలతో బీజేపీ క్యాడర్ లో తెలియని నిర్లిప్తత ఏర్పడింది.

## ఒక్కొక్కరుగా పార్టీకి గుడ్ బై చెబుతున్న సీనియర్లు

తెలంగాణ బీజేపీలో కొంత కాలంగా సీనియర్ల అంశంపై రచ్చ జరుగుతోంది. వారంతా పార్టీ నుంచి వెళ్లిపోబోతున్నరనే ప్రచారం జరిగింది. అయితే అప్పట్లో పలు రకాల పదవుల్ని ఇవ్వడం ద్వారా ఎప్పటికప్పుడు హైకమండ్ వారిని బుజ్జగించే ప్రయత్నం చేసింది. కానీ ఎన్నికల సన్నాహాలు ప్రారంభమైన తర్వాత ఒకరి తర్వాత ఒకరు పార్టీకి గుడ్ బై చెబతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రెండు కీలకమైన పదవులు ఇచ్చినను ఆయన పార్టీలో ఇమడలేక పోయారు. బీజేపీ గెలిచే పార్టీ అని కండువా కప్పుకుని ఇప్పుడు కాంగ్రెస్ గెలిచే పార్టీ అని ఆ పార్టీలోకి ఫిరాయించారు. తాజాగా మరో సీనియర్ నేత వివేకా కూడా కాంగ్రెస్ లో చేరిపోయారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ లో టిక్కెట్ దక్కకపోవడంతో ఆయన కాంగ్రెస్ వైపు కూడా చూడలేదు. బీజేపీలో చేరారు. తర్వాత బీజేపీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఈటల రాజేందర్ ను పార్టీలోకి తేవడంలో కీలక పాత్ర పోషించారు. అలాంటి నేత ఇప్పుడు కాంగ్రెస్ లోకి వెళ్లిపోయారు. పార్టీలో చేరిన స్వామిగౌడ్, దాసోజు శ్రవణ్ వంటి నేతల్ని నిలుపుకోలేక పోయారు.

## మిగిలిన సీనియర్లు సైతం పోటీకి ససేమిరా

పార్టీలోనే ఉన్న సీనియర్లు పోటీ చేయడానికి నిరాకరిస్తున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్లలో కేంద్ర మంత్రుల్ని కూడా అసెంబ్లీ బరిలోకి దింపిన బీజేపీ హైకమాండ్ తెలంగాణకు వచ్చేసరికి కిషన్ రెడ్డినే కాక డీకే అరుణ, విశ్వేశ్వర్ రెడ్డి , జితేందర్ రెడ్డి, విజయశాంతి, లక్ష్మణ్ వంటి సీనియర్లను బరిలోకి దింపలేకపోయింది. సీనియర్ నేతలంతా మేము పోటీ చేసేది లేదని తేల్చి చెప్పేశారు. గద్వాల నుంచి ఇండిపెండెంట్ గా గెలిచిన రికార్డు ఉన్న డీకే అరుణ తాను పోటీ చేయనని చెప్పేశారు. మరో సీనియర్ నేత జితేందర్ రెడ్డిని పోటీ చేయమంటే తన కుమారుడకి బీఫాం తీసుకున్నారు. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎక్కడో ఒక చోట పోటీ చేయాలని కోరినా అసెంబ్లీ బరిలోకి దిగేది లేదన్నారు. ఇక తాను రాజ్యసభ సభ్యుడినని లక్ష్మణ్ ముందే తప్పించుకున్నారు. నల్లు ఇంద్రసేనారెడ్డికి గవర్నర్ పదవి రావడంతో వెళ్లిపోయారు. మల్కాజిగిరి నుంచి రామచంద్రరావు పోటీ చేసేది లేదంటున్నారు. ఉప్పల్ లో ఎన్వీవీఎస్ ప్రభాకర్ కూడా అదే చెబుతున్నరు. తెలంగాణ ఎన్నికల్లో తాను పోటీ చేయకపోతే పార్టీ క్యాడర్ నైతిక స్థైర్యం దెబ్బతింటుందని తెలిసినను కిషన్ రెడ్డి పోటీ చేయడం లేదు. బీజేపీలో సీనియర్లు అందరు పోటీకి దూరంగా ఉండటం వల్ల ఆ పార్టీ వెనుక బడిందన్న ప్రచారం జరుగుతోంది. దీన్ని తిప్పికొట్టలేని పరిస్థితికి బీజేపీ చేరుకుంది.

## బీజేపీలో చివరికి మిగిలేది ఎవరు

తెలంగాణ బీజేపీలో ఒకప్పుడు ఇతర పార్టీల నేతలు చేరితే కుదురునేవారు కాదు. గతంలో నాగం జనార్ధన్ రెడ్డి వంటి నేతలు చేరారు కానీ ఎక్కువ కాలం ఉండ లేకపోయారు. మోత్కుపల్లి నర్సిములు సహా అనేక మంది చేరి వెళ్లిపోయారు. ఈటల రాజేందర్ మాత్రం తన నియోజకవర్గంలో బీజేపీకి ఏ మాత్రం బలం లేకపోయినను ఆ పార్టీలో చేరి బీజేపీ తరపున గెలిచారు. అప్పట్నుంచి పార్టీకి ఊపు రావడంతో బీఆర్ఎస్ ను గట్టిగా ఎదుర్కొనే పార్టీ బీజేపీ అన్న అభిప్రాయం రావడంతో వరుసగా బీజేపీలో చేరికలు జరిగాయి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ లో గ్రూపు గొడవలపై విరక్తి చెంది బీజేపీలో చేరారు. విజయశాంతి ప్రచార కమిటీ చైర్మన్ పదవిని వదులుకుని మరీ చేరారు. ఇలా పలువురు సీనియర్లు వరుసగా చేరారు. కానీ ఇప్పుడు ఎన్నికలకు ముందు వారిలో సగం మంది వెళ్లిపోతున్నారు. మరో సగం మంది పోటీకి దూరంగా ఉంటున్నారు. వచ్చే ఎన్నికల తర్వాత పార్లమెంట్ ఎన్నికల నాటికి వీరిలో ఎవరెవరు బరిలో ఉంటారన్నది అంచనా వేయలేని విషయంగా మారింది.

## సీరియస్ గా తీసుకోని బీజేపీ హైకమాండ్

మొదట్లో అమిత్ షా తెలంగాణలో గెలుపును ప్రత్యేకమైన టాస్క్ గా తీసుకున్నారని చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు అసలు తెలంగాణపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. సీనియర్లు పోటీ చేయకపోయినను లైట్ గా తీసుకుంటోంది. పార్టీ నుంచి నాయకులు వెళ్లిపోతున్నా ఆపడం లేదు.

ఇంక పెద్దగా ప్రచార కార్యక్రమాలు చేపట్టడం లేదు. నామినేషన్ల గడువు వచ్చేస్తున్నా అభ్యర్థుల్ని ఖరారు చేయడానికి తంటాలు పడుతున్నారు. ఎన్నికల తర్వాత బీజేపీలో వలస వచ్చిన నేత ఒక్కరు కూడా ఉండరని ఆ పార్టీలో పుట్టి పెరిగిన నేతలు మాత్రమే ఉంటారన్న వాదన వినిపిస్తోంది. ఇది ఆ పార్టీ స్వయంకృతాపరాధమే.

# మల్లారెడ్డి పై విరుచుకుపడ్డ మైనంపల్లి

మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్) మల్కాజ్గిరి నియోజకవర్గ ప్రాంతాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏం అభివృద్ధి చేశారో చూపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు గురువారం రోజు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని నియోజకవర్గ ప్రతినిధిని ప్రశ్నించారు. గురువారం రోజు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచార సభలో నియోజకవర్గానికి ఏం చేశారో ప్రజలకు తెలపాల్సి ఉండేదని అన్నారు, కాలేశ్వరం ప్రాజెక్టు ఎందుకు కుంగిపోయిందో అన్నారం బ్యారేజ్ లీకేజీ కరీంనగర్లో తీగల వంతెన లోనీ లోటు పాట్లు బిఆర్ఎస్ చేసిన కుంభకోణాలు గూర్చి..మరి ప్రభుత్వ అధికారులను ఇన్ఫ్లుయెన్స్ చేసి సికింద్రాపురం లో 500 ఎకరాలు వక్ఫ్ బోర్డు భూమిని, వందల ఎకరాల అసైన్మెంట్ భూమిని ఎలక్షన్ కోడ్ ఒక రోజు ముందు, ఎన్ఓసి ఇప్పించిన తీరు వీటన్నిటి గురించి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల సొమ్ముని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పక్కదోవ పట్టిస్తుందని మండిపడ్డారు, గ్రేటర్ హైదరాబాద్ లో ధరణి పేరిట వందల ఎకరాల భూమిని మాయం చేశారని, ప్రజలందరూ గమనిస్తున్నారని ఇసుక పేరిట మాఫియా లక్షల వేల కోట్లు దోచుకున్నారని, డబల్ బెడ్ రూమ్ పేరట పది సంవత్సరాల నుంచి ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఒక గ్రేటర్ హైదరాబాద్ లోనే నాలుగున్నర లక్షల మంది డబుల్ బెడ్రూంలో గూర్చి దరఖాస్తు చేస్తే 24 వేల ఇల్లు మాత్రమే ఇచ్చారని ఇంకా నాలుగు లక్షల 26 వేలమంది ఎక్కడికెళ్లాలని కూడా ప్రశ్నించారు, గతంలో తన ఏ పార్టీకి పనిచేసిన పార్టీకి న్యాయపరంగా పనిచేసానని తెలుపుకోచ్చారు తాను ఎప్పుడూ ఏ పార్టీని విమర్శించలేదని అన్నారు, టిఆర్ఎస్ పార్టీలో చదువు రాని వాళ్ళకి దద్దమ్మలకి పదవులు కట్టబెట్టారని, అలంటివల్లకి పదవి ఇస్తే ఎలా మాట్లాడుతారో అర్థం అవుతుందని, వయసుకు తగ్గట్టుగా ప్రవర్తించాలని మండిపడ్డారు, బిఆర్ఎస్ లో ఉన్న బఫున్ నాయకులకు ఉన్నటువంటి చెడ్డ అలవాటు ఒకటైన తనకు ఉన్నదని నిరూపిస్తే రాజకీయాల నుంచి పక్కకు తప్పుకుంటానని చాలెంజ్ విసిరారు బిఆర్ఎస్ కి ఇంటికి పోయే



రోజులు దగ్గర పడ్డాయని, టిఆర్ఎస్ పార్టీ పరిస్థితి బాగోలేదని దేవుడే తనని కాంగ్రెస్ పార్టీ కి పంపాడని అన్నారు. ప్రజలు మార్పు కోరుతున్నారని కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలుపుకొచ్చరు ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకు కాంగ్రెస్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు, బిఆర్ఎస్ హయాంలో పేపర్ లీక్ లు కోర్టు కేసులు తప్ప ఒక్కసారైనా నోటిఫికేషన్ ఇవ్వలేదని మండిపడ్డారు వీటన్నిటికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని వీటన్నిటిని గాలి కి వదిలేసి మైనంపల్లి మైనంపల్లి ని తనపైన మాట్లాడే అర్హత లేదని, మైనంపల్లి అంటే మాస్టర్ ఆఫ్ ఆల్, జాక్ ఆఫ్ ఆల్, అని అన్నారు. చెత్త గాల్లని చదువురాని వాళ్ళని, పూలమ్మిన, పాలమ్మిన వాళ్ళని తీసుకొచ్చి మా నియోజకవర్గంలో పెట్టి నియోజక వర్గాన్ని నాశనం చేశారనీ, వేల కోట్లు దోచిన దొంగలు తనని వేలెత్తి చూపడం ఏంటని ఎవరు ఏంటి అనేది మల్కాజ్గిరి నియోజకవర్గ ప్రజలకు తెలుసని, అనారోగ్యంగా ఉన్నా కూడా తను ప్రజల్లో ఉండే ప్రజా సేవ చేశానని అన్నారు, మంత్రి పదవి ఇచ్చింది ప్రజలకు సేవ చేయడానికీ గానీ తన గురించి మాట్లడటానికి కాదని బిఆర్ఎస్ నాయకులపై మంత్రి మల్లారెడ్డి పై మండిపడ్డారు.

# నేను రెడీ, నా ప్రచార రధం రెడీ, నన్ను గెలిపించడానికి నా ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు రెడీ

- సామ రంగారెడ్డి



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) ఎన్నికల ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించిన బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి .రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం సాహెబ్ నగర్ పరిధిలోని శ్రీ త్రినేత్ర ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో బీజేపీ పార్టీ ఎన్నికల ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించిన బీజేపీ రంగారెడ్డి (అర్బన్) జిల్లా అధ్యక్షులు, ఎల్బీనగర్ నియోజకవర్గం అభ్యర్థి సామ రంగారెడ్డి. హాజరైన నియోజకవర్గ కార్పొరేటర్లు కొప్పుల నర్సింహా రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, పవన్ కుమార్, బీజేపీ ప్రజాప్రతినిధులు, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాచారం మండలంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో భారీ చేరికలు



ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధి యాచారం మండలంలోనితమ్మలోనిగూడ గ్రామం నుండి కాంగ్రెస్, వివిధ పార్టీలకు చెందిన 150 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో గ్రామ, మండల శాఖల ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.ధర్మన్నగూడ గ్రామం నుండి 80 మంది కాంగ్రెస్ మరియు వివిధ పార్టీల నుండి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో గ్రామ, మండల శాఖ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తినాపురం బాలాజీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) హస్తినపురం డివిజన్ పరిధిలోని శ్రీ బాలాజీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మా యొక్క కాలనీ సభ్యుల మద్దతు మీకు తప్పకుండా ఉంటుంది హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నాయకుడు అంటే ప్రజల్లో ఉండాలి,పిలిస్తే పలికే నాయకుడు అని ఉండాలి అని తెలిపారు. ఇట్టి నియోజకవర్గన్నీ వేల కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి వాటిని కూడా పరిష్కారం చేస్తామని తెలిపారు. అలాగే మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ మ్యానిఫెస్టో అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చుతుంది అని తెలిపారు. కావున వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి,నియోజకవర్గ అభివృద్ధికి మీ యొక్క తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి బారస పార్టీలోకి రాంపల్లి నర్సింహా వారి యొక్క బృందం, సి.పీ.ఎం. పార్టీ నుంచి యాదయ్య వారి యొక్క బృందం బారస పార్టీలో చేరడం జరిగింది. వారికి సుధీర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్,డివిజన్ అధ్యక్షులు సత్యం చారి,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త శ్రీనివాస్ యాదవ్,మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి,శివారెడ్డి,పల్లం శ్రీనివాస్,కాలనీ అధ్యక్షులు రాజిరెడ్డి, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక నామినేషన్ల పర్వం షురూ..!!

- ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్లు నేటినుండి ప్రారంభం
- నిబంధనలను పాటించకుంటే నామినేషన్ తిరస్కర

జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) శాసనసభ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల పర్వం నేటి నుంచి ప్రారంభంకానుంది. నియోజకవర్గ కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నవంబరు 3 నుంచి 10 వరకు వారం రోజుల పాటు నామినేషన్ల ప్రక్రియ కొనసాగనున్నది. ప్రతీరోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారు. అభ్యర్థులు నామినేషన్ల సమర్పణలో ఎన్నికల నియమావళిలో సూచించిన నిబంధనల మేరకు నడుచుకోవాలని లేదంటే తిరస్కరణ తప్పదని రిటర్నింగ్ అధికారులు చెబుతున్నారు.



### - అభ్యర్థితో పాటు నలుగురికే అవకాశం.!

నామినేషన్ కేంద్రాలకు వెళ్లడానికి అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే అవకాశం కల్పిస్తారు. రిజిష్టర్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు వారిని ప్రతిపాదించే వారి వివరాలు (ఓటరు క్రమసంఖ్య, పోలింగ్ బూత్) నమోదు చేసుకుని సంతకం తీసుకుంటే సరిపోతుంది. అధికారులు వారి సంతకాలు సరైనవో కావో విచారణ చేస్తారు. ఇక అభ్యర్థి ఇతర నియోజకవర్గానికి చెందితే తన పోలింగ్ బూత్, ఓటరు క్రమసంఖ్య వివరాలను అక్కడి ఆర్వోచే ధ్రువీకరించి అందజేయాలి.

### - ఎప్పుడు తిరస్కరిస్తారంటే.!

అన్ని వివరాలు పూరించకుండా అసంపూర్తి సమాచారం ఇచ్చినప్పుడు, సంతకం మరిచిపోయినప్పుడు, బీ-ఫాం దక్కకపోతే అభ్యర్థి నామినేషన్ను తిరస్కరించే అవకాశం ఉంది..

# కూకట్ పల్లి బిఆరెఎస్‌లో భారీ చేరికలు

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గంలో బాలాజీ నగర్ డివిజన్ బూతు స్థాయి కార్యకర్తలసమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యమే రాష్ట్రానికి శాపంగా మారిందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నుంచి యావత్ రాష్ట్ర మొత్తం అభివృద్ధితోపాటు ప్రజల జీవన శైలితో పాటు,ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి. కూకట్పల్లి నియోజకవర్గంలో కుల, మతాలకు అతీతంగా అన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు కూకట్పల్లి వేదికగా నివసిస్తున్నారని కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వివరించారు. కూకట్పల్లి నియోజకవర్గంలో 9 డివిజన్ లలో నీటి ఎద్దడికి చెక్ పెడుతూ, ప్రతి డివిజన్లో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి, కాలాలకు అతీతంగా నీటి ఎద్దడి లేకుండా చూస్తున్నామని, అలాగే నియోజకవర్గంలో 16,000 మంది కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ద్వారా లబ్ధి పొందారని, 9 డివిజన్ల పరిధిలో 60 వేల మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించినట్లు ఆయన స్పష్టం చేశారు. గులాబీ బాస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందుతున్నాయని తద్వారా ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటున్నారని, నియోజకవర్గం మొత్తం వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి తన హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అభివృద్ధితోడై దేశములోనే ముందు వరుసలో తెలంగాణ రాష్ట్రం ఉందని ఆయన మరోసారి గుర్తు చేశారు. కూకట్పల్లి ప్రాంతంలో కాంగ్రెస్ బిజెపిలో ఉన్న ముఖ్య నేతలు కార్యకర్తలు, వందల్లో వేళల్లో గత వారం రోజుల నుంచి టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారని పేర్కొన్నారు.




అదేవిధంగా నిన్న బాలాజీ నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం పార్టీకి చెందిన తెలుగు తమ్ముళ్లు వందకు పైచిలుకు గులాబీ కండువా కప్పుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఫతేనగర్,అల్లాపూర్ కెపిహెచ్బి, బాలాజీ నగర్ డివిజన్లో ఆంధ్ర రాయలసీమ ప్రాంతాలకు చెందిన 100 కుటుంబాలు, అల్లాపూర్ డివిజన్లో టిడిపికి చెందిన 100 మంది ముస్లింలు, ఫతేనగర్ కు చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, బాలాజీ నగర్ బిజెపి మహిళా అధ్యక్షురాలు స్వరూప గౌడ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో గులాబీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.దయచేసి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చూసి కారు గుర్తుకు ఓటు వేసి మూడో సారి గెలుపుకు ఆశీర్వదించండి.

## నమ్ముకున్న కాళేశ్వరమే నట్టేట ముంచుతుందా.?

### అన్నారంపై అనుమానాలు

ఒకవైపు మేడిగడ్డ డ్యామేజీ ఇప్పటికే బీఆర్ఎస్ సర్కార్‌ను డ్యామేజీ చేసింది. ఈ క్రమంలో ఇప్పుడు అన్నారం వంతు వచ్చింది. బ్యారేజీ పిల్లర్ల సమీపంలో బుంగలు ఏర్పడి నీళ్లు లోపలికి వెళ్తున్నాయి. ఇసుక బస్తాలతో బుంగ పూడ్చేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అయినా ఇది వార్షిక మరమ్మతులో భాగంగా జరుగుతోందని, ఇది సమస్యే కాదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కానీ రాఫ్ట్ ఫౌండేషన్ కింద నుంచి నీళ్లు వెళ్లడం అతిపెద్ద ప్రమాదాని, లోపానికి నిదర్శనమని నిపుణులు అంటున్నారు.

### స్కామేశ్వరమేనా.?

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించిన తర్వాత ఆ ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన నాటి గవర్నర్ ఈఎస్–ఎల్.నర్సింహన్ కేసీఆర్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. కేసీఆర్ అంటే కాళేశ్వర్‌రావు అని అభివర్ణించారు. ఇక గులాబీ బాస్ తన పనితనాన్ని చాటుకునేందుకు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఓ వీడియో తీయించి అంతర్జాతీయ చానెల్ నేషనల్ జియోగ్రఫీలో టెలికాస్ట్ చేయించారు. ఇక ముఖ్యమంత్రి నుంచి కిందస్థాయి నేతల వరకు ఎక్కడ సభలు పెట్టినా మొదట చెప్పే మాట కాళేశ్వరం గురించే. కాళేశ్వరం కారనంగానే తెలంగాణ సస్యశ్యామలం అయిందని, లేకుంటే పరిస్థితి మరోలా ఉండేదని చెబుతన్నారు. కానీ, తాజాగా మేడిగడ్డ కుండగం, అన్నారంలో బుంగలు పడడం చూస్తుంటే కేసీఆర్ అంటే కాళేశ్వరం కాదని స్కామేశ్వరం అన్న విషయం తెలంగాణ ప్రజానీకానికి అర్థమవుతోంది. విపక్షాలు ఆరోపణలకు లోపాలు బలం చేకూరుస్తున్నాయి.

### కేంద్రం చర్యలపై ఆసక్తి

ఎన్నికల వేళ కాళేశ్వరం లోపాలు బయట పడుతుండడం, ఈ విషయంలో కేంద్ర కమిటీ రంగంలోకి దగడం చూస్తుంటే పరిస్థితి ఎటు పోతుందో బీఆర్ఎస్‌లో ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే కాంగ్రెస్ ఆరోపిస్తున్నట్లు బీఆర్ఎస్%--%బీజేపీ ఒక్కటి కాకుంటే కాళేశ్వరం లోపాలపై కేంద్రం చర్యలకు దిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కానీ, ఎన్నికలయ్యే వరకూ కేంద్రం మౌన వహించి కమిటీ నివేదికను బహిర్గతం చేయకుంటే మాత్రం కాంగ్రెస్ చెబుతున్నట్లు బీఆర్ఎస్%--%బీజేపీ ఒక్కటే అన్న భావన ప్రజల్లో మరింత బలపడుతుంది. ఇప్పటికే లిక్కర్ స్కాంలో పేర్లు ఉన్న అందరూ అరెస్ట్ అయ్యారు. కేసీఆర్ కూతురు కవిత మాత్రం అరెస్ట్ కాలేదు. దీంతో బీఆర్ఎస్%--%బీజేపీ మధ్య డీల్ కుదిరిందన్న భావన తెలంగాణ ప్రజల్లో నెలకొంది. తాజాగా కాళేశ్వరంపై కేంద్రం మౌనంగా ఉంటే కేంద్రం కావాలనే మౌనం వహిస్తుందని నిర్ధారణ అవుతుంది. మరి ఎన్నికలలోపు ఏం జరుగతుందో చూడాలి.

## నేను విచారణకు రాను

ఆప్ కార్యకర్తలు గుమిగూడకుండా భద్రతా ఏర్పాట్లను భారీస్థాయిలో చేశారు. తుగ్లక్ రోడ్డులోని ఈడీ కార్యాలయం వద్ద పోలీసు యంత్రాంగం బారికేడ్లు ఏర్పాటు చేసింది. పోలీసులు, పారా మిలిటరీ బలగాలను భారీస్థాయిలో మోహరించారు. డీడీయూ మార్గ్ లోని బీజేపీ కార్యాలయానికి వెళ్లే మార్గంలో, ఐటీవో ప్రాంతంలోని ఆప్ కార్యాలయం వద్ద కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇండియా గేట్, వికాస్ మార్గ్, ఐటీవో ప్రాంతంతో ట్రాఫిక్ కు కొంతమేరకు అంతరాయం కలుగుతోంది.

కేజ్రీవాల్ రాజ్ ఘాట్ వద్ద నివాళులర్పించేందుకు వెళారని వార్తలు రావడంతో అక్కడ కూడా భద్రతను పెంచారు. ఈడీ సమన్లపై స్పందించిన కేజ్రీవాల్.. అవి చట్టవిరుద్ధమని, బీజేపీ సూచన మేరకే అవి పంపించారని, త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లనీయకుండా తనను అడ్డుకోవడానికే ఇలా చేశారన్నారు. ఈడీ ఎదుట హాజరు కాకూడదని నిర్ణయించుకున్న అరవింద్ పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ తో కలిసి మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో ఈడీ ఆయనకు కొత్త తేదీతో మరోసారి సమన్లు జారీచేసే అవకాశం ఉంది. కేజ్రీవాల్ ను చూసి ప్రధానమంత్రి మోడీ భయపడుతున్నారని, ఎన్నికల్లో ఆప్ ను ఓడించలేమని బీజేపీకి అర్థమైందని ఆప్ వర్గాలు వ్యాఖ్యానించాయి.

## సీఎం జగన్ మానసిక పరిస్థితి ఆందోళనకరం

అధికార దుర్వినియోగానికి పాల్పడడం దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగలేదన్నారు. చంద్రబాబుపై ఆధారాల్లేని తప్పుడు కేసులు వరసగా బనాయించడం చూసిన జనం, సిఎం జగన్ కు పిచ్చి బాగా ముదిరిపోయిందని అనుకుంటున్నారని పేర్కొన్నారు.

### జగన్ పిచ్చికి వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించాలి

జగన్ మానసిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, వెంటనే వైద్యపరీక్షలు జరపాలని కోరారు. ఈ విషయంలో గవర్నర్ రు తక్షణమే జోక్యం చేసుకోకపోతే, ఈ పిచ్చి సీఎం తీసుకునే దారుణమైన నిర్ణయాలతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని, తన పిచ్చితో రాజకీయ కక్ష సాధింపుల కోసం వాడుకుంటోన్న జగన్ దారుణ పరిస్థితిపై కేంద్రానికి అర్జంటుగా గవర్నర్ గారు నివేదికలు పంపాల్సిన అవసరం ఉందన్నారు. స్కిల్ డెవలప్మెంట్లో రూపాయి అవినీతి జరగకపోయినా కేసు బనాయించారని, ఈ రోజుకీ ఒక్క ఆధారమూ లేదని, వేయని రింగ్ రోడ్డు అలైన్ మెంట్ మార్చారని మరో కేసు, ఉచితంగా ఇసుక ఇస్తే అందులో స్కాం అంటూ ఇప్పుడు ఇంకో కేసు, దేశంలోనే పేరుప్రఖ్యాతులు సంపాదించిన ఫైబర్ నెట్ ప్రాజెక్టుపై మరో కేసు, తాను జె బ్రాండ్స్ అమ్ముతూ చంద్రబాబుపై లిక్కర్ స్కాం కేసు పెట్టిన జగన్ మానసిక పరిస్థితి చూస్తుంటే జాలేయడంతోపాటు ఆందోళన కలిగిస్తోందన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని కక్షలు, రాజకీయ వేధింపులు, అస్థిరత్వం, విధ్వంసం వైపు తీసుకెళ్లిన పిచ్చి జగన్ కి అర్జంటుగా పిచ్చి ఆస్పత్రిలో చేర్పించాలన్నారు.

### ఈ స్థాయిలో పిచ్చి ఉన్న వారు సీఎం కుర్చీలో కూర్చునేందుకు అనర్హులు

ప్రతి పక్ష నేతపై రోజుకో తప్పుడు కేసు పెట్టడమే తన లక్ష్యం అన్నట్లు సిఎం జగన్ వ్యవహరించడం దుర్మార్గమైన పాలనకి నిదర్శనమన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ తాను రాష్ట్రానికి ఏం చేశానో చెప్పుకోలేక..ఇలా దొంగ కేసులతో ప్రజలను డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తున్న జగన్ పిచ్చి పీక్స్ కి చేరిందని దుయ్యబట్టారు. దేశంలోనే అతి ఎక్కువ కేసులు, లెక్కలేనన్ని ఆస్తులతో కరప్ట్ పొలిటీషియన్ గా ముద్రపడిన జగన్ ఆ బురదను చంద్రబాబుకూ అంటించాలని చూస్తుండడం దారుణమన్నారు. చంద్రబాబుపైనా, టిడిపి నేతలపైనా పెట్టిన ఏ ఒక్క కేసూ న్యాయ స్థానాలలో నిలబడవని, బాబుపై జగన్ గ్యాంగ్ చేస్తున్న తప్పుడు ఆరోపణలలో ఏ ఒక్కటీ ప్రజలు నమ్మడంలేదని లోకేష్ పేర్కొన్నారు. ఇదంతా చూసి జగన్ మరింత పిచ్చిపట్టినట్టు ప్రవర్తిస్తున్నాడని, ఈ స్థాయిలో పిచ్చి వున్నవారు సీఎం పదవిలో కొనసాగడానికి అనర్హులని, గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్‌తో కామ్రేడ్ల కటీఫ్

తమతో కలిసి వచ్చే అన్ని పార్టీలను కలుపుకుని పోయేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే కమ్యూనిస్టు పార్టీలతో జట్టు కట్టింది. అయితే ఆ జట్టు టికెట్ల కేటాయింపు వరకు వచ్చే సరికి కటీఫ్ అయిపోయింది. ఓదిక్కు పోలింగ్ సమయం ముంచుకొస్తుంటే ఇంకా టికెట్ల కేటాయింపుపైనే కసరత్తు చేస్తున్న కాంగ్రెస్ తాము అడిగిన స్థానాల్లో టికెట్ కేటాయించట్లేదంటూ సీపీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఏదో ఒకటి తేల్చాలంటూ కామ్రేడ్లు డెడ్ లైన్ కూడా పెట్టినా కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందన లేదు. దీంతో పొత్తుకు తెగదెంపులు చెప్పిన సీపీఎం ఒంటరిగానే ఎన్నికల బరిలో నిలుస్తున్నట్టు ప్రకటించింది. 17 స్థానాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను ప్రకటించింది కూడా. ఈ మేరకు హైదరాబాద్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కీలక వ్యాఖ్యలు చేశారు.

పొత్తుల విషయంలో కాంగ్రెస్ పార్టీ మాట మార్చిందని అసహనం వ్యక్తం చేశారు. నిన్న భట్టి విక్రమార్క తనకు ఫోన్ చేసిన ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని కోరారని కానీ ఈరోజు ఉదయం వరకు ఎదురు చూశామన్నారు. ఇచ్చిన డెడ్ లైన్ కూడా ముగియటంతో ఒంటరిగానే పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. భద్రాచలం (ఎస్టీ), పాలేరు, అశ్వరావుపేట(ఎస్టీ), మధిర(ఎస్సీ), ఖమ్మం, వైరా(ఎస్టీ), సత్తుపల్లి(ఎస్సీ), మిర్యాలగూడెం, నల్గొండ, భువనగిరి, నకిరేకల్(ఎస్సీ), కోదాడ, హుజూర్‌నగర్, జనగామ, ఇబ్రహీంపట్నం, ముషీరాబాద్, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. ఇక పొత్తు విషయంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తమ్మినేని తీవ్రంగా ఖండించారు. టికెట్లు ఇవ్వటం కుదరదని కావాలంటే చెరో ఎమ్మెల్సీ ఇస్తామని అధిష్ఠానాన్ని ఒప్పింటి చెరో మినిస్ట్రీ కూడా ఇచ్చేందుకు ప్రయత్నిస్తామంటూ కోమటిరెడ్డి వ్యాఖ్యానించగా తమ్మినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు కావాల్సింది మంత్రి పదవులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కాదన్నారు.

అవమానకర రీతిలో ఉండే పొత్తులు తమకు అవసరం లేదని కౌంటర్ ఇచ్చారు. ఇదిలా ఉంటే తెలంగాణలో ఎట్టిపరిస్థితుల్లో బీజేపీని ఒక్క సీటు కూడా గెలవనివ్వమని తమ్మినేని స్పష్టం చేశారు. బీజేపీ బలంగా ఉన్న ఏ సీట్లలోనూ తాము పోటీ చేయబోమని అక్కడ గట్టిగా ఉన్న ప్రత్యర్థికి తమ మద్దతు ఇస్తామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌తో పొత్తు కుదరకపోతే సీపీఐ కూడా తమతో కలుస్తుందని ఆకాంక్షించారు తమ్మినేని. మరోవైపు సీపీఐ నారాయణ కూడా సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ మీద సెటైర్లు వేశారు. దీంతో వాళ్లు కూడా కాంగ్రెస్‌కు కటీఫ్ చెప్పే అవకాశం ఉంది.

## ప్రతి నీటిబొట్టునూ ఒడిసి పట్టడమే లక్ష్యం

ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతీ నీటిబొట్టును ఒడిసి పట్టడమే లక్ష్యమని అన్నారు. రాయలసీమ, దక్షిణ కోస్తాలోని కొన్ని ప్రాంతాల్లో తరచూ కరువు వస్తోందని చెప్పారు. వర్షాలు తక్కువున్న సమయంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న దేశ, విదేశీ ప్రతినిధులకు జగన్ కృతజ్ఞతలు తెలిపారు.

### అప్పుడే నీటి లభ్యత

దిగువ నదీ తీర రాష్ట్రంగా నీటి నిర్వహణ కోసం ఏపీ అనేక ఇబ్బందులు ఎదుర్కుంటోందన్నారు సీఎం జగన్. వంశధార, నాగావళి, కృష్ణ, గోదావరి నదులు ఉన్న అతివృష్టి, అనావృష్టి వల్ల నీటి నిర్వహణ పెను సవాల్ గా మారిందని వివరించారు. నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని, నీటిని ఒక బేసిన్ నుంచి ఇంకో బేసిన్ కు తరలించే వ్యవస్థ ఏర్పాటు కావాలని అన్నారు. అప్పుడే అన్ని వేళలా, అన్ని ప్రాంతాలకూ నీటి లభ్యత ఉంటుందని అభిప్రాయపడ్డారు.

### రైతులకు మేలు జరిగేలా చర్యలు

దేశంలో రైతులకు మేలు చేసేలా చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి షెకావత్ అన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో జల సంరక్షణ చర్యలు చేపట్టామని, భూగర్భ జలాల సంరక్షణకు సరైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులను పెద్ద ఎత్తున ఎగుమతి చేస్తున్నట్లు వివరించారు. ప్రపంచ దేశాలకు భారత్ అతి పెద్ద ఎగుమతిదారుగా వృద్ధి చెందుతోందన్నారు. వాటర్ రీ సైక్లింగ్ విధానంతో మురికి నీటిని శుద్ధి చేస్తున్నామని, తాగు, సాగునీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. 2019లో మోదీ ఆధ్వర్యంలో జలశక్తి అభియాన్ ప్రారంభించామని, దీని ద్వారా మెరుగైన ఫలితాలు వస్తున్నట్లు వెల్లడించారు.
మరోవైపు, నదుల అనుసంధాన ప్రక్రియ సైతం వేగంగా జరుగుతోందని షెకావత్ తెలిపారు. యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని నదులను అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. డ్యామ్ సేఫ్టీ యాక్ట్ ల ద్వారా డ్యామ్ ల పరిరక్షణ జరుగుతోందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, ప్రపంచ బ్యాంకు సహకారంతో డ్యామ్స్ పరిరక్షిస్తున్నట్లు వివరించారు.

## ఎన్నికల్లో సొంత సైన్యం

ఒక ఎత్తు అయితే నామినేషన్ నుంచి ఎన్నికల ఓట్ల లెక్కింపు వరకు అనేక పనులు ఉంటాయి. ఈ పనులు ఎవరికి పడితే వారికి అప్పగిస్తే తప్పొప్పులకు అభ్యర్థి ఇబ్బంది పడాల్సి వస్తుంది. అందుకోసం ముఖ్యమైన పనులు చేసేందుకు అభ్యర్థులు తమ కుమారులు, కుమార్తెలు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల పిల్లలతో పాటు సమీప బంధువులను నియోజక వర్గానికి రప్పించుకుంటున్నారు అదే విధంగా స్నేహితులు, దగ్గరి మిత్రులను కూడా రమ్మంటున్నారు. ఇలా ఇప్పటికే కొందరు అభ్యర్థుల తమ కుటుంబ, బంధువులను ఇంటికి రప్పించుకొని వారికి ప్రత్యేక విడిదులు ఏర్పాటు చేశారు. దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసున్న వారిని కూడా నెల రోజులు సెలవులు పెట్టి రమ్మని కబురు పంపుతున్నారు.

### సొంత సైన్యానికి కీలక బాధ్యతలు

ఎన్నికల ప్రక్రియలో కీలక బాధ్యతలు తమ సొంత బృందాల సభ్యులకు అప్పగిస్తున్నారు. ప్రధానంగా నామినేషన్ పత్రంతో పాటు సమర్పించాల్సిన ఓటరు కార్డు, ఆస్తుల వివరాలు, చిరునామా, కేసులు మొదలైన పత్రాలను ఎన్నికల కమిషన్‌కు అప్పగించాలి. ఈ విషయంలో ఏమాత్రం పొరపాట్లు జరిగినను అభ్యర్థి ఇబ్బందిపడే అవకాశం ఉంది. అదే విధంగా ఇతర పార్టీల నుంచి ఫిరాయింపు దారులతో మాట్లాడటం, డబ్బులు సేకరణ వంటి బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. దీంతో పాటు ప్రధానంగా ప్రస్తుత ఎన్నికల్లో పెట్టే ఖర్చు, ఓటరుకు డబ్బులు, మద్యం పంపిణీ మొదలైన లెక్కలు కూడా కీలకంగా భావిస్తున్నారు. గతంలో కొందరు అభ్యర్థులు నాయకులను నమ్మి డబ్బులు పంపిణీ చేయమంటే ఓటర్లకు అందజేయకుండా సగం నొక్కేశారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి రావొద్దని నాయకులు ముందస్తు వ్యూహంతో వెళు తున్నారు. ఇందు కోసమే సొంత బలగాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తున్నారు.

### ద్వితీయ శ్రేణి నాయకుల గుర్రు

జిల్లాలోని పలు పార్టీల అభ్యర్థులు కీలక బాధ్యతలు తమ సొంత వారికి అప్పగించడంపై ఆయా పార్టీల్లోని నాయకులు గుర్రుగా ఉన్నట్లు సమాచారం. ప్రధానంగా సమావేశాలు పెట్టడం, ఇంటింటి ప్రచారం, ఇతర పార్టీ నాయకులను మచ్చిక చేసుకోవడం వంటి పనుల్లో కాస్తో కూస్తో డబ్బులు ఖర్చుచేయాల్సి వస్తుంది. ఈ క్రమంలో చీటికి మాటికి తనకంటే చిన్న వయసు, అసలు రాజకీయ అనుభవం లేని వారి వద్ద డబ్బులు అడుక్కొవాల్సి వస్తుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. సహచర నాయకులు, కార్యకర్తల ముందు చులకన కావాల్సి వస్తుందని పలువురు నాయకులు చెబుతున్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న అభ్యర్థులు సదరు నాయకులను బుజ్జగిస్తున్నట్లు తెలిసింది. నా మనుషులు కేవలం మీకు మద్దతుగా ఉండేందుకు, అనుభవం వచ్చేందుకే కానీ మీ మీద పెత్తనం చేసేందుకు కాదని సర్దిచెప్పుచున్నారు. మరి ఎన్నికల నాటికి ఈ వ్యవహారం ఎలా మారనుందో చూడాల్సిందే.

## మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి

ంవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గుడినీ, గుడిలో లింగాన్నీ దిగమింగిన కేసీఆర్‌ను తెలంగాణ సమాజం శిక్షించాలన్నారు. కేసీఆర్ పాపం పండింది కేసీఆర్ అవినీతి కుండ పగిలింది మేడిగడ్డ కుంగింది లక్ష కోట్ల ప్రజాధనం గోదావరిలో పోసిన పన్నీరైంది అని వ్యాఖ్యానించారు. మూడు రోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీ వెళ్తున్న రాహుల్‌గాంధీకి శంషాబాద్ విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన అనంతరం మీడియాతో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ఎంత అవినీతికి పాల్పడినా బీజేపీ కాపాడుతున్నదన్నారు. ఈ రెండు పార్టీల అవినీతికి కాళేశ్వరం ప్రాజెక్టు, దాని పరిధిలోని బ్యారేజీలు బలవుతున్నాయన్నారు. కేసీఆర్ అంటే ఇంతకాలం ప్రజలు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని చెప్పుకున్నారని, ఇప్పుడు కాళేశ్వరం కరప్షన్ రావు అని సంబోధించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. నాసిరకం పనులతో లక్ష కోట్ల ప్రజాధనం వృథా అయిందన్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయాయన్నారు. 25వ పిల్లర్ నుంచి 1వ పిల్లర్ వరకు పూర్తిగా కుంగిపోయిందని తెలిపారు. పిల్లర్స్ రెండున్నర ఫీట్లు కుంగిపోయిందని అధికారులే స్వయంగా చెబుతున్నారన్నారు. మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని మిగతా సగం ప్రాజెక్టు పరిస్థితి కూడా సాంకేతిక నిపుణులు పరిశీలిస్తే తప్ప ఏంటనేది తెలుస్తుందన్నారు. ప్రాజెక్టును నిర్మించిన ఎల్అండ్‌టీ కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. సంబంధిత ఇంజనీర్లు, సీడీఓపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో కేసీఆర్‌ను ఓడించి తీరుతామన్నారు. మహేశ్వరంలో సబితా ఇంద్రారెడ్డి ఓడిపోతారని బీఆర్ఎస్‌కు స్పష్టత వచ్చిందని తెలిపారు. అందుకే కేసీఆర్ కేంద్రం సహకారంతో కాంగ్రెస్ నాయకులపై ఐటీ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రంలో కేసీఆర్‌ను ఓడించి తీరుతామని స్పష్టం చేశారు. మోదీ కంకణం కట్టుకుని కేసీఆర్‌ను గెలిపించాలనుకున్నా అది జరగదన్నారు. తమరెన్ని కుట్రలు చేసినా తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని కేసీఆర్‌ను పడగొడుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## యాక్టివ్ మోడ్‌లోకి వైఎస్ షర్మిల

మళ్లీ యాక్టివ్ అయినట్టు తెలుస్తోంది. అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించిన షర్మిల.. నవంబర్ 6 తేదీన పాలేరులో నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా సుడిగాలి పర్యటనలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. మొత్తంగా 50 సభలు నిర్వహించాలి ప్లాన్ చేస్తున్నట్టు అధికారంగా పార్టీ వెల్లడించింది. అయితే అన్ని స్థానాల నుంచి పోటీ చేస్తామని చెప్తున్నా ఇప్పటివరకు ఒక్క లిస్టు కూడా ప్రకటించకపోవటం గమనార్హం.

అసలు అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు తమ పార్టీలో అభ్యర్థులు ఉన్నారా అన్నది కూడా అనుమానమే. అలాంటిది ఎప్పుడు అభ్యర్థులను ఖరారు చేస్తారు ఎప్పుడు ప్రకటిస్తారు అన్నది శోచనియమే. అన్ని స్థానాల విషయం ఎలా ఉన్నా షర్మిల పోటీ చేసే విషయంలో మాత్రం ముందు నుంచి క్లారిటీగానే ఉన్నారు.

ప్రతిసారీ చెప్తున్నట్టుగా తాను పాలేరు నుంచే పోటీ చేయనున్నట్టు మరోసారి స్పష్టం చేశారు షర్మిల. అయితే పాలేరు విషయంలోనే కాంగ్రెస్‌తో పొత్తు కుదరక మళ్లీ ఒంటరిగానే బరిలో దిగుతున్నట్టు తెలుస్తుండగా ఇప్పుడు అదే స్థానం నుంచి షర్మిల పోటీకి దిగుతుండటంతో నియోజవర్గంలో టఫ్ ఫైట్ జరగనున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి బరిలో ఉండగా బీఆర్ఎస్ తరపున కందాల ఉపేందర్ రెడ్డి పోటీ చేస్తున్నారు. దీంతో పాలేరులో పోటీ రసవత్తరంగా సాగనుంది

## ఆ పార్టీ అధికారంలోకి వస్తే అధోగతే

సంధించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం ఆ ఓటు నీతలరాతను మారుస్తది నీ భవిష్యత్‌ను నిర్ణయం చేస్తది అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. అందుకే ఆషామాషీగా ఓటు వేయొద్దు. గతంలో కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు పరిపాలించింది. మళ్లీ ఇవాళ వచ్చి ఒక్కసారి మాకు ఛాన్స్ ఇవ్వండని అంటున్నరు. ఎందుకు పంటికి అంటకుండా మింగుదామనా? దేనికి మీకు? ఒక్క సారి కాదు.. 11, 12 సార్లు ఛాన్స్ ఇచ్చారు. మీకు ఇవ్వలేదని కాదు. ఈశ్వర్ ఎమ్మెల్యే అయ్యాక ధర్మపురి ఎలా ఉంది అంతకుముందు ఎట్ల ఉండేనో తేడా గమనించాలి. టెయిల్ ఎండ్ కాలువలు ఉన్నాయి ఆ రోళ్లవాగు ప్రాజెక్టు అని సతాయించిండు. నా వెంటపడి ఆ పనులు చేయించాడు. ఇవాళ దాదాపు 1 లక్ష 30 వేల ఎకరాలు సాగు అవుతుంది. ఈ తేడాను మీరు గమనించాలని కేసీఆర్ సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు కేసీఆర్. కరెంటు, తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్ అందుతోందన్నారు. బీజేపీపై విమర్శలు గుప్పిస్తూ ప్రధాని మోడీకి ఓ పిచ్చి పట్టుకుందని విమర్శించారు. అదే ప్రయివేటైజేషన్ రైళ్లు, ఓడరేవులు, విమానాలు ప్రయివేటైజేషన్ ఆఖరుకు కరెంట్ కూడా ప్రయివేటు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూళ్లు చేయాలని చెప్పిండు. చచ్చినా సరే పెట్టను ఏం చేసుకుంటావో చేసుకో అని చెప్పాను. మనకు రావాల్సిన ఏడాదికి 5 వేల కోట్లు కట్ చేశారు. 25 వేల కోట్లు నష్టపోతూ కూడా మీటర్లు పెట్టలేదు. భవిష్యత్‌లో కూడా మీటర్లు పెట్టం. ఈ తేడాను గమనించాలన్నారు కేసీఆర్. అంతకుముందు రైతుబంధు లేదు రాబందులే తప్ప రైతుబంధులు లేరు అని కేసీఆర్ కాంగ్రెస్‌పై విమర్శించారు. పండించిన ధాన్యాన్ని కొంటున్నాం. పైసలు కూడా వెంటనే జమ చేస్తున్నాం. వెంటనే మీరు బ్యాంక్‌కు వెళ్లి తీసుకుంటున్నారు. ధరణిని తీసేస్తామని రాహుల్ గాంధీ అంటున్నారు ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత భూములు సేఫ్‌గా ఉన్నాయి. మండల కేంద్రాల్లోనే రిజిస్ట్రేషన్లు అయిపోతున్నాయి. దళారీ లేదు, రూపాయి లంచం లేదని కేసీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే మళ్లా పైరవీకారులు పుట్టుకొస్తరు కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్టు అవుతుందని సీఎం కేసీఆర్ హెచ్చరించారు. రైతుబంధుపై ఇవాళ కాంగ్రెస్ పార్టీ ఎన్నో రకాలుగా మాట్లాడుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. రైతుబంధు పుట్టించిందే కేసీఆర్. రైతులు అంతకుముందు ఏడ్చారు. లంచాలు ఇచ్చి ట్రాన్స్‌ఫార్మర్లు రిపేర్ చేయించుకున్న పరిస్థితి. ఇప్పుడు కరెంట్‌ను ఇచ్చుకున్నాం. నిర్మల్ నియోజకవర్గంలో 15 సబ్ స్టేషన్లు నిర్మించుకున్నారు. వందలాది ట్రాన్స్‌ఫార్మర్లు తెచ్చుకున్నారు. 24 గంటల కరెంట్‌తో పంటలు పండించుకుంటున్నారని కేసీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఆనందంగా ఉన్నారని కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు కోర్టులకు వెళుతున్నారని మండిపడ్డారు. రైతుల కోసం రైతుబంధు తీసుకొస్తే.. కేసీఆర్ బిచ్చమేస్తుండు అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. రైతులు బిచ్చగాళ్ల లాగా కనబడుతున్నారా? రైతులు పండించే పంట ఎంత? అందులో ఆయన తినేది ఎంత? మిగతాది అంతా దేశానికే కదా ఇచ్చేది. ఎక్కడ తక్కువ ఉంటే అక్కడ బియ్యం పోతాయి కదా అని కేసీఆర్ తెలిపారు. ధరణి ఉండాలని, 24 గంటల కరెంట్ కావాలని ప్రజలు అంటున్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. పార్టీల చరిత్ర, నడవడి గురించి మీరు ఆలోచించాలి. గిరిజన బిడ్డలు ఉన్నారు. మా తండాలో మా రాజ్యం రావాలని కొట్లాడారు. ఏ ప్రభుత్వం కూడా చేయలేదు. పట్టించుకోలేదు. కానీ మా గవర్నమెంట్‌లో ఆదివాసీ గూడెలను, గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చాం. అభివృద్ధి చేసుకుంటున్నారు. పోడు పట్టాలు ఇచ్చామని కేసీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాలని కేసీఆర్ ప్రజలకు స్పష్టం చేశారు. లేదంటే.. కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్టు అవుతది. జాగ్రత్తా అని మనవి చేస్తున్నా. ఈ అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే ఈ అభివృద్ధి నిలకడగా ముందుకు పోతదని కేసీఆర్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## బీజేపీ అభ్యర్థుల మూడో జాబితా విడుదల

ఒకటి, వైశ్యా ఒకటి, నార్త్ ఇండియన్ అగర్వాల్‌కు ఒక సీటు కేటాయించారు. జనసేనతో పొత్తులు కుదిరిన తర్వాత మిగిలిన స్థానాలకు అభ్యర్థులను ప్రకటించనున్నారు.

### బీజేపీ అభ్యర్థుల మూడో జాబితా

బోధన్ – వడ్డి మోహన్‌రెడ్డి, మంచిర్యాల– వీరబెల్లి రఘునాథ్, ఆసిఫాబాద్ (ఎస్టీ) – అజ్మీరా ఆత్మారాం నాయక్, బాన్సువాడ – యెండల లక్ష్మీనారాయణ, నిజామాబాద్ రూరల్ – దినేశ్ కులాచారి, మంథని – చందుపట్ల సునీల్‌రెడ్డి, అందోల్ (ఎస్సీ)– పల్లి బాబూమోహన్, జహీరాబాద్ (ఎస్సీ) – రామచంద్ర రాజ నరసింహా, మెదక్ – పంజా విజయ్‌కుమార్, నారాయణ్‌ఖేడ్ – జనవాడె సంగప్ప, ఉప్పల్ – ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, ఎల్బీనగర్ – సామ రంగారెడ్డి, రాజేంద్రనగర్ – తోకల శ్రీనివాస్‌రెడ్డి, మలక్‌పేట్ – శ్యామ్‌రెడ్డి సురేందర్‌రెడ్డి, అంబర్‌పేట – కృష్ణ యాదవ్, జూబ్లీహిల్స్ – లంకల దీపక్ రెడ్డి, సనత్‌నగర్ – మర్రి శశిధర్‌రెడ్డి, సికింద్రాబాద్ – మేకల సారంగపాణి, చేవెళ్ల (ఎస్సీ) – కేఎస్ రత్నం, పరిగి – బోనేటి మారుతి కిరణ్, ముషీరాబాద్ – పోస రాజు, పరకాల – కాలి ప్రసాద్‌రావు, పినపాక (ఎస్టీ) – పొడియం బాలరాజు, పాలేరు – నున్న రవికుమార్, సత్తుపల్లి (ఎస్సీ)– రామలింగేశ్వరరావు, నారాయణ్‌పేట్ – రతంగ్ పాండురెడ్డి, జడ్చర్ల – చిత్తరంజన్ దాస్, మక్తల్ – జలంధర్‌రెడ్డి, వనపర్తి – అశ్వత్థామరెడ్డి, అచ్చంపేట (ఎస్సీ)– దేవని సతీశ్ మాదిగ, షాద్‌నగర్ – అందె బాబయ్య, దేవరకొండ (ఎస్టీ)– కేతావత్ లాలూ నాయక్, హుజూర్‌నగర్ – చల్ల శ్రీలతారెడ్డి, నల్గొండ– మాదగాని శ్రీనివాస్‌గౌడ్, ఆలేరు – పడాల శ్రీనివాస్.

## నామినేషన్ల ఘట్టానికి సర్వం సిద్ధం

నామినేషన్ పత్రాలు విధి విధానాల పై రాజకీయ నాయకులకు ,పార్టీ ప్రతినిధులు ముందస్తుగానే అవగాహన కార్యక్రమాలు కల్పించారు. అభ్యర్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునేందుకు కేంద్రాల్లో సహాయక సెంటర్లను ఏర్పాటు చేశారు అధికారులు.

### నేడు ఉదయం నోటిఫేషన్ - వెంటనే నామినేషన్ల స్వీకరణ

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోసం శుక్రవారం ఉదయం భారత ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనున్నది.

అదే రోజు నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను సిద్ధంచేసింది. ఆయా కార్యాలయాల్లో 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 5వ ఆదివారం సెలవు కావడంతో నామినేషన్లు తీసుకోరు. ఒకే రోజు ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు వస్తే వారికి స్లిప్‌లు ఇచ్చి అందరూ నామినేషన్లు వేసే అవకాశం కల్పించనున్నారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు మంచి రోజులు ఉన్నాయని సమాచారం. ఈ మూడు రోజుల్లోనే ఎక్కువ సంఖ్యలో నామినేషన్లన్లు దాఖలవుతాయని అంచనా వేస్తున్నారు. నామినేషన్ రోజు నుం చి ఎన్నికల ఖర్చును పరిగణనలోకి తీసుకుంటారు.

### జనరల్, బీసీ అభ్యర్థులకు రూ.10 వేల డిపాజిట్

రాష్ట్రంలో ఎక్కడ ఓటు ఉన్నా అభ్యర్థిగా పోటీ చేయవచ్చు. అయితే ఆయనను బలపరిచే వారు మాత్రం స్థానిక నియోజకవర్గానికి చెందిన వారై ఉండాలని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఒక అభ్యర్థి గరిష్ఠంగా నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈ సారి ఈ నామినేషన్లలో మార్పులు చేసింది.

అఫిడవిట్‌ను అసంపూర్తిగా నింపి ఇస్తే దానికి ఆర్వో నోటీసులు జారీ చేస్తారు. అభ్యర్థి దానిని సవరించాల్సిందిగా సూచిస్తారు. అప్పటికీ అభ్యర్థి స్పందించకుంటే నామినేషన్‌ను తిరస్కరించే అధికారం ఆర్వోకు ఉన్నది. నామినేషన్ దాఖలు చేయడానికి జనరల్, బీసీ అభ్యర్థులకు రూ.10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు ధరావత్తు కింద చెల్లించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం ఓట్లు తెచ్చుకుంటే డిపాజిట్ తిరిగి ఇస్తారు.

### కొన్ని సీట్లలో మినహా అభ్యర్థలను ఖరారు చేసిన పార్టీలు

అన్ని రాజకీయ పార్టీలు సెకండ్, థర్డ్ లిస్టులు రిలీజ్ చేశాయి. కొన్ని సీట్లలో మాత్రమే అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఇదే సమయంలో నామినేషన్ల దాఖలుకు సమయం దగ్గర పడుతుండటంతో..

అభ్యర్థుల ఎంపికను ఫైనల్ చేసి.. బీఫాంలు ఇవ్వాలని నిర్ణయించాయి. సమయం ఎక్కువగా లేకపోవటంతోపాటు ప్రచారంపై దృష్టి పెట్టటానికి రెడీ అవుతున్నాయి పార్టీలు. టికెట్ రాని అభ్యర్థుల బుజ్జగింపులతోపాటు పొత్తుల్లోని పార్టీలతో చర్చలను.. వీలైనంత త్వరగా ముగించాలని డిసైడ్ అయ్యాయి. ఈ క్రమంలోనే నామినేషన్ల గడువు అయిన నవంబర్ 3వ తేదీని దృష్టిలో పెట్టుకుని.. అన్ని పార్టీలు పెండింగ్.. అభ్యర్థులను ప్రకటించే పనిలో కసరత్తులు చేస్తున్నాయి.

### ఎన్నికల్లో కీలక తేదీలు ఇవే

నోటిఫికేషన్ తేదీ – నవంబర్ 03, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ – నవంబర్ 10, నామినేషన్ల పరిశీలన – నవంబర్ 13, నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ – నవంబర్ 15, నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించారు కేవలం ఐదు మంది మాత్రమే నామినేషన్ కేంద్రాల వద్దకు రావాల్సి ఉంటుంది. పోలింగ్ – నవంబర్ 30, ఓట్ల లెక్కింపు – డిసెంబర్ 03.

# అద్భుతాలు సృష్టిస్తున్న బోధిధర్మ

# ఆయుర్వేద పండిత్ శ్రీనివాస్ గురూజీ

- నెల రోజులనే తిరిగి కంటిచూపు పొందిన మహిళ
- గ్లుకోమా ట్రీట్మెంట్ చేసి నెల రోజులనే కంటి చూపు తెప్పించిన గురూజీ
- బోధిధర్మ ఆయుర్వేద పీఠానికి పండిత్ శ్రీనివాస్ గురూజీకి రుణపడి ఉంటా
- అన్ని రోగాలకు బ్రహ్మాస్త్రం ఆయుర్వేద మందు అంటున్న ప్రజలు
- పండిత్ శ్రీనివాస్ గురూజీ వైద్యానికి ఎగబడుతున్న జనం
- బోధిధర్మ ఆయుర్వేదం ట్రస్ట్ ద్వారా వేల మందికి వ్యాధులు నయం





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సమాజంలో ప్రజలను పట్టి పీడిస్తున్న రుగ్మతలు రకరకాల రోగాలు ఎన్ని మందులు వాడినా నయం కానీ మొండి జబ్బులకు బోధిధర్మ ఆయుర్వేదం ట్రస్ట్ ద్వారా వనమూలికలతో తయారు చేయబడిన ఆయుర్వేద మందు ప్రజలకు ఏళ్ల తరబడి నయం కాని జబ్బులకు బ్రహ్మాస్త్రంగా పనిచేస్తూ వేలమంది రోగులకు చక్కని జీవితాన్ని అందిస్తూ ట్రస్టు సేవలు ప్రజలకు అందుబాటులో నుంచి ఎన్నో సేవలు అందిస్తూ ప్రజల మన్నలను పొందుతుంది. ఇంగ్లీష్ మందులు ద్వారా నయం కానీ జబ్బులకు ఆయుర్వేద వనమూలికల మందు ప్రజల పాలిట సంజీవనిగా వైద్యులు పండిత్ శ్రీనివాస్ గురూజీ ద్వారా ఇచ్చే ఆయుర్వేద వనమూలికల మందును క్రమం తప్పకుండా వాడి ఆరోగ్యవంతులుగా బయటకు వచ్చి ఆరోగ్యంగా జీవిస్తున్నారు. ఈ ట్రస్టు ద్వారా ఇచ్చే ఆయుర్వేద వనమూలికల మందులు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా నేరుగా రోగాన్ని నయం చేస్తూ ఇంగ్లీషు మందుల కన్నా ఆయుర్వేద మందులు నూటికి నూరు శాతం పనిచేస్తూ రోగాల బారిన పడినవారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది. బోధిధర్మ ట్రస్ట్ కు ప్రజల నుంచి ఆధార అభిమానాలు విశేష స్పందన పొందుతుంది.బోధిధర్మ ఆయుర్వేదం ట్రస్ట్ వైద్యులు పండిత్ శ్రీనివాస్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనమూలికల ఆయుర్వేద చికిత్సకు విశేష స్పందన లభిస్తోంది. కంటి, వెన్నుముక, కీళ్ళు, ఇంకా అన్ని రకాల సమస్యలకుసంబంధించిన చికిత్సను బోధిధర్మ ఆయుర్వేదం ట్రస్ట్ వైద్యులు శ్రీనివాస్ గురూజీ అందిస్తున్నారు. ఆయుర్వేద రంగంలో ప్రఖ్యాతుడైన శ్రీనివాస్ గురూజీ వద్ద చికిత్స తీసుకోవడానికి హైదరాబాద్ తెలంగాణ, కర్ణాటక ,ఆంధ్ర ప్రదేశ్ ,చెన్నై, తమిళనాడు, కేరళ ,కడప ,అనంతపురం, నెల్లూరు, తిరుపతి, బెంగళూరు, విజయవాడ ,రాజమండ్రి, ఇంకాతదితర ప్రాం తాల నుంచి రోగులు చికిత్స నిమిత్తం రావడంతో వైద్యం కోసం క్యూ కడుతున్నారు.బోధిధర్మ ఆయుర్వేదం ట్రస్ట్ వైద్యులు శ్రీనివాస్ గురూజీ వైద్యంకోసం రోగులు బారులు తీస్తున్నారు. విపరీతం గా రోగులు రావడంతో వైద్యులు శ్రీనివాస్ గురూజీ రాత్రి వరకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆధునిక కాలంలో తీవ్ర ఒత్తిడి మూలానా ప్రజలు ఎదుర్కొనే సమస్యలకు వైద్యులు పండిత్ శ్రీనివాస్ గురూజీ చక్కని వైద్యం అందిస్తాడనే నమ్మకంతో సులువుగా ఉపశమనం దక్కుతుందని విశ్వాసంతో విపరీతంగా రోగులు తరలి వస్తున్నారు.లావణ్య అనే మహిళకు దాపు 11సంవత్సరాలుగా కంటి చూపు మందగించి పేరు మోసిన కంటి ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న నయం కాలేదని భోది ధర్మ ఆయుర్వేద వనమూలికల మందును ఒక నెలపాటు శ్రీనివాస్ గురూజీ చెప్పిన నియమాలను పాటించి మందు తీసుకోవడంతో సంవత్సరాల్లో చికిత్స తీసుకొని నయం కానీ కంటి చూపును ఒక నెలలోనే ఆ మందు ద్వారా నయమై చూపు చక్కగా కనిపిస్తూ చూడగలుగుతున్నానంటే ట్రస్ట్ వైద్యులు కి రుణపడి ఉంటానని వేలాది రూపాయలు ఖర్చు చేసి కంటిచూపి నయం కోసం ప్రతి ప్రముఖ కంటి ఆసుపత్రులకు వెళ్లిన మందులు వాడిన నయం కాలేదని యూట్యూబ్లో బోధిధర్మ ఆయుర్వేదం ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఆయుర్వేద మందులను చూసి అక్కడికి వెళ్లి శ్రీనివాస గురూజీని కలిసి తనకున్న కంటి సమస్యను తెలియజేసి గురూజీ ఇచ్చిన ఆయుర్వేద మందును వాడగా కంటి చూపు చక్కగా కఅనబడుతూ తనకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నానని జబ్బులకు ఎన్ని మందులు వాడిన మొండి జబ్బులకు ఈ ఆయుర్వేద మందు ఒక సంజీవనిగా పనిచేసి నా జీవితంలో కంటి చూపుకు చక్కని పరిష్కారం చూపిందని ఆమె మనసులో మాట వెల్లుబుచ్చారు. ప్రతి ఒక్కరూ బోధిధర్మ ఆయుర్వేదట్రస్టు ద్వారా అందించే ఆయుర్వేద వనమూలికల మందును వాడితే ప్రజలు ఎదుర్కొంటున్న రోగాలకు విరుగుడు ఆయుర్వేదిక మందేనని ఇంగ్లీష్ మందులు అవసరం లేదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రజలు ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లి లక్షలాది రూపాయలు ధారపోసుకుంటున్నారని ఒక్కసారి బోధి ధర్మ ఆయుర్వేద ట్రస్ట్ పండిత్ శ్రీనివాస్ గురూజీ ఫోన్ నెంబర్ 9505596430, 7993118769, 8712288769 సంప్రదించి సూచనలు సలహాలు తీసుకొని రుగ్మతులను నయం చేసుకోవాలని లావణ్య తెలిపారు.

## బద్వేలు తెలుగుదేశం పార్టీలో

# మితిమీరిన ఆత్మ విశ్వాసం

**బద్వేలు** బద్వేలు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీలో మితిమీరిన ఆత్మవిశ్వాసం నెలకొంది. నారా లోకేష్ పాదయాత్ర ముగిసిన తర్వాత మితిమీరిన విశ్వాసం మరింత పెరిగిపోయింది. ఈ మితిమీరిన విశ్వాసం పార్టీ అభ్యర్థిని కొంప ముంచబోతున్నాయని రాజకీయ పరిశీలకులు విశ్లేషకులు గత కొద్ది రోజులుగా అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రూపులుగా విడిపోయారు. పార్టీ ముఖ్య నాయకులు ఈ విషయాన్ని అంగీకరించకపోయినా క్షేత్ర స్థాయిలో ఇదే జరుగుతుంది. మరో నాలుగు మాసాలలో ఎన్నికలు ఉండడంతో పార్టీలోని కీలకమైన వ్యక్తులు గ్రూపులుగా విడిపోయి పార్టీ అభ్యర్థికి చేటు చేయబోతున్నారు. గడచిన నాలుగు ఎన్నికల్లోను ఇదే జరిగింది. ఇప్పుడు కూడా అదే జరుగుతుందని రాజకీయ పరిశీలకులు విశ్లేషకులు బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో వైకాపా బలంగా ఉంది. ఇది ఎవరు కాదనలేని సత్యం వైకాపాను ఎదుర్కొనేందుకు తెలుగుదేశం పార్టీ కీలక నేతలు సర్వ శక్తులు పనంగా పెట్టవలసి ఉంది. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు అసంతృప్తి ఉన్నప్పటికీ బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దానిని సద్వినియోగం చేసుకోలేక పోతున్నారు. ఈ విషయాన్ని కూడా పరిశీలకులు మరి మరి చెబుతున్నారు. పార్టీ కీలక నేతలు అప్పుడప్పుడు చుట్టూచూపుగా బద్వేల్ కు రావడం వారు భజన బృందాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం కూడా మైనస్ గా మారింది. ఈ తతంగం ఎప్పటినుంచో ఉంది. బద్వేలు నియోజకవర్గ ఓటర్లలో తెలుగుదేశం పై ఎక్కలేని ప్రేమ సానుభూతి ఉంది. కానీ దాన్ని సద్వినియోగం చేసుకోవడంలో పార్టీ నాయకులు ప్రతిసారి విఫలమవుతున్నారు. ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. తెలుగుదేశం పార్టీలో తాము కీలక నేతలమని చెప్పుకునేవా నాయకులు కేవలం ఒక చోటికి పరిమితం కావడం ప్రజలను ఏమాత్రం పట్టించుకోకపోవడం మైనస్ గా మారింది. ఇదే విషయాన్ని రాజకీయ పరిశీలకులు విశ్లేషకులు మరి మరి చెబుతున్నారు. ప్రతి మండలంలో దాదాపు ఇదే పరిస్థితి. కీలక నేతలు వచ్చినప్పుడు వారితో కలిసి ఫోటోలు తీసుకోవడం ఆ ఫోటోలు ప్రచారానికి ఉపయోగించడం తప్ప ప్రజలతో వారికి ఉన్న సంబంధాలు ఏమిటి అని అడిగేవారు లేకుండా పోయారు. మండల స్థాయి నాయకులమని చెప్పుకోవడం తప్ప ప్రజలతో వారికి పెద్దగా సంబంధాలు లేవని రాజకీయ పరిశీలకులు మరి మరి చెబుతున్నారు. కేవలం ప్రచారం కోసమే కొందరు మండల నాయకులు పరిమితమయ్యారు ఈ విషయాన్ని కూడా రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. బద్వేలు తెలుగుదేశం పార్టీలో ఒక కోటరీ ఉంది. ఇది కూడా అందరికి తెలిసిన బహిరంగ రహస్యం. ఈ కోటరిలో ఉన్నవారికి కనీసం పది ఓట్లు కూడా లేవు కానీ పెత్తనం చేస్తూ ఉంటారు. చాలా కాలంగా ఇదే తంతు. కోటరీ బారి నుండి తెలుగుదేశం పార్టీ కీలక నేతలు బయట పడలేక పోతున్నారు. ఇది కూడా పెద్ద మైనస్ గా మారింది. అసలు విషయానికి వస్తే బద్వేలు అసెంబ్లీ రిజర్వ్ అయిన తర్వాత జరిగిన నాలుగు ఎన్నికల్లోను తెలుగుదేశం పార్టీ విజయం సాధించలేకపోయింది. జరగబోయేది ఐదో ఎన్నిక జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని నాయకులు పదేపదే చెబుతున్నారు. వారిలో మితిమీరిన ఆత్మవిశ్వాసం ఉందని అవిశ్వాసమే కొంప ముంచబోతుందని రాజకీయ పరిశీలకులు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రిజర్వు అయిన తర్వాత ప్రతి ఎన్నికల్లోను ప్రజలతో ఏమాత్రం సంబంధంలేని వ్యక్తికి తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వడం హోరాహోరీ పోరులో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలు కావడం తెలిసిందే. జరిగే ఎన్నికల్లోను నీటిపారుదల శాఖలో ఉన్నత స్థాయిలో ఉద్యోగం చేస్తున్న పోరుమామిళ్ల వాసి బొజ్జ రోశయ్యకు అభ్యర్థిగా నిర్ణయించారు. ఇక అధికారికంగా ప్రకటించడమే తరువాయి. బద్వేలు అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి తెలుగుదేశం పార్టీ విజయం సాధించకపోతే విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం కి రావద్దని నారా లోకేష్ బద్వేల్ లో జరిగిన పాదయాత్రలో మరి మరి చెప్పడం జరిగింది. ఇది కూడా పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఒక విధమైన గుబులు రేపు తుంది. తెలుగుదేశం అభ్యర్థి బొజ్జ రోశయ్యకు ప్రజలతో పెద్దగా సంబంధాలు లేవని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి నిర్ణయించారు. గనుక ఆయన ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. ప్రజలు ఆయనను ఎంతవరకు ఆశీర్వదిస్తారు,పార్టీలోని చీడ పురుగులు కోటరీ ఆయన విజయానికి దోహద పడతారా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

## మతిస్థిమితం లేని వ్యక్తి

# దాడికి పాల్పడ్డాడు

**గూడూరు** గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు ఇంటిలో ఫర్నిచర్ ధ్వంసం చేసిన వ్యక్తిని పోలీసులు గుర్తించారు. గూడూరు సొసైటీ ప్రాంతం లోని ఎమ్మెల్యే ఇంటి సమీపంలో నివసించే మతిస్థిమితం లేని వ్యక్తి మతిస్థిమితం లేక ఎమ్మెల్యే ఇంటి ముందర ఉన్న కుర్చీలను విరగగొట్టినట్టు పోలీసులు గుర్తించారు..ఇతను గత కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నట్టు విచారణలో తెలుసుకోవడం జరిగిందని సమాచారం...

# ధన్వాడలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్ పార్టీ

- బీఆర్ఎస్‌లో చేరుతున్న దుద్దిళ్ల అనుచరులు
- తూర్పులో కారు స్పీడ్‌కు బేజారైన కాంగ్రెస్
- మంథని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధు



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గంలోని మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సొంత ఇలాఖాలో ఎదురుగాలి వీస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో దుద్దిళ్ల సొంతూరు నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్, మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిదులు బీఆర్ఎస్ గూటికి చేరుతున్నారు. కాంగ్రెస్‌కు, దుద్దిళ్లకు కంచుకోటగా ఉన్న ధన్వాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుండటం దుద్దిళ్ల పట్టు కోల్పోతున్నట్లు తెలుస్తోంది. ధన్వాడ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తోబర్ల వెంకటరమణ కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరగా తాజాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ధన్వాడ సర్పంచ్ జంగిలి నరేష్ బీఆర్ఎస్‌పార్టీలో చేరగా ఆయనకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాగా గత 30ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబుకు అత్యంత సన్నిహితుడైన వెంకట రమణతో పాటు ప్రస్తుత గ్రామసర్పంచ్ నరేష్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్‌లో చేరడం దుద్దిళ్లకు బిగ్ షాక్ తగిలినట్లు అయింది. సొంత ఊరినుంచే కాకుండా కాటారం మండలం నుంచి బారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతుంటంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోతుంది. వారితో పాటు పార్టీ సీనియర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళా వాలంటీర్‌కు లైగింక వేధింపులు

- సహచర వాలంటీర్పై కేసు నమోదు

**కొత్తపేట** ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీర్ వ్యవస్థపై అనేక ఆరోపణలు, విమర్శలు వినిపిస్తున్నాయి.. ఇదే సమయంలో..కొందరు వాలంటీర్ల వెకిలిచేష్టలు మొత్తం వాలంటీర్ వ్యవస్థకే మచ్చ తెచ్చేలా తయారవుతున్నాయి.. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వాలంటీచర్ల అఘాయిత్యాలు వెలుగు చూశాయి.. వెంటనే వారిపై ప్రభుత్వం చర్యలకు కూడా పూనుకుంది.. కొందరు మర్డర్లు, అత్యాచార కేసుల్లోనూ దొరికిపోయారు.. తాజాగా.. ఓ వాలంటీర్కు మరో వాలంటీర్ నుంచి వేధింపులు ఎదురయ్యాయి.. ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది.. తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ.. ఓ వాలంటీర్పై పోలీసులకు ఫిర్యాదు చేసింది మహిళా వాలంటీర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కొత్తపేట మండలం పలివెలలో మహిళా వాలంటీర్కు మరో వాలంటీర్ నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి.. మౌనంగా కొన్ని రోజుల పాటు వేధింపులను భరించిన సదరు మహిళా వాలంటీర్.. ఇంకా వేధింపులు పెరగడంతో.. పోలీసులను ఆశ్రయించింది.. మహిళ వాలంటీర్ను తన కోరిక తీర్చాలంటూ లైంగిక వేధించ సాగాడు సుబ్రహ్మణ్యం అనే మరో వాలంటీర్.. మొదట్లో సున్నితంగా మందలించినా అతడి బుద్ధి మారలేదు సరికదా.. రోజురోజుకూ వేధింపులు ఎక్కువయ్యాయి.. దీంతో.. పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు సదరు మహిళా వాలంటీర్ పేర్కొన్నారు. బాధిత వాలంటీర్ ఫిర్యాదుతో సుబ్రహ్మణ్యంపై కేసు నమోదు చేశారు కొత్తపేట పోలీసులు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# మంథనిలో వేద పారాయణం

## 350 మందికి వేద విద్యార్థులకు వేద పరీక్షలు



మంథని( ప్రశ్న న్యూస్)మంథని పట్టణంలోని నృసింహ గార్డెన్ లో గురువారం వేద విద్యార్థులకు వేద పరీక్షలు నిర్వహించారు వివిధ ప్రాంతాల వేద పాఠశాల నుండి వచ్చిన 350 మంది వేద విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొన్నారు. శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్టు అధ్యక్షుడు సాయినాథ శర్మ కార్యదర్శి బ్రహ్మానంద శర్మ ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు 5వ తేదీ రోజున ఉత్తీర్ణత పత్రాలు అందజేయబడతాయని వారు తెలిపారు. అలాగే వివిధ పాఠశాలలకు చెందిన 150 మంది ఆచార్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే ఈరోజు జరిగిన కార్యక్రమంలో పురాణం మహేశ్వర శర్మ ఉపనిషత్తులు వేదం యొక్క ప్రాముఖ్యతను గురించి భక్తులకు వివరించారు. ఉదయం గోపూజ తో ప్రారంభమైన కార్యక్రమం శుక్ల యజుర్వేద భవనం గురుపూజ తదితర కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏర్పాట్లు సీతారామ సేవా సదన్ అధ్యక్షుడు న్యాయవాది కర్నే హరిబాబు పర్యవేక్షించారు. సాయంత్రం జరిగే కార్యక్రమాల్లో గట్టు నారాయణ గురుజి అధ్యక్షతన తూములూరి సాయినాథ శర్మ ఎమ్మెల్యే లు దుద్దిల్ల శ్రీధర్ బాబు, వి సతీష్ కుమార్, చింతపల్లి సుబ్రహ్మణ్యం, మరుమాముల వెంకటరమణ శర్మ వంటి ప్రముఖులు పాల్గొననున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవాలందించడంలో ప్రతి ఉద్యోగి పాత్ర ఎంతో కీలకం

**టీవివిపి కమిషనర్ డా.అజయ్ కుమార్**



మలక్ పేట్ (ప్రశ్నాన్యూస్)ప్రజలకు మెరుగైన సేవాలందించడంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమీషనర్ డా.అజయ్ కుమార్ అన్నారు. గురువారం నాడు మలక్ పేట్ ఏరియా హాస్పిటల్ ను అకస్మికంగా తనికి చేసిన సందర్భంగా హాస్పిటల్ లో



కలియ తిరుగుచు హస్పిటల్ లోని క్యాజువాలిటీ, ఓపి, గైనిక్ ఓపి, తదితర విభాగాలను సందర్శస్తు రోగులకు అందుచున్న వైద్యసేవలపై ఆరా తీసారు. అలాగే ఆప్తమాలజి విభాగములోకి వెళ్లి కంటి ఆపరేషన్లు, కంటి చికిత్సల వివరాలను అక్కడి వైద్యులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఫెకో ఆపరేషన్ లు నిర్వహించాలని ఆదేశించారు. ఇకల్యాబ్, ఈ.టి.డి మినీ హబ్ ను సందర్శించి ప్రతి రోజు ఈ.సి.జి, ఎక్స్ రే, స్కానింగ్, టిఫ్ఫా స్కాన్ నిర్వాహణ వివరాలపై రేడియాలజికి సంబందించిన వైద్యాధికారులను అడిగి తెలుసుకుంటు, రోగులకు వైద్యసేవలు అందించడంలో వైద్యాధికారులతో పాటు ప్రతి ఒక్క ఉద్యోగి పాత్ర ఎంతో కీలక మని అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. త్రిలోక్ శ్యామ్, ఆర్.ఎం.ఓ. డాక్టర్. మల్లికార్జునప్ప, వైద్యాధికారులు, నర్సింగ్ సూపరింటెండెంట్, పార మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# మంథనిలో బిజెపి ఉనికి చాటుకుంది

- ఎట్టకేలకు సునీల్ రెడ్డికే మంథని బిజెపి టికెట్
- కార్యకర్తల్లో ఆనందం



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ ఉనికిని చాటుకుందని చెప్పవచ్చు. నియోజకవర్గంలో బిజెపి క్యాడర్ను పెంపొందించడంలో అలాగే కార్యకర్తలకు అండగా నిలవడంలో పార్టీ కార్యవర్గ సభ్యుడు మంథని బిజెపి అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా అలుపెరుగని కృషి చేశాడు. అలాంటి నాయకుడికి మొదటి లిస్టులోనే టికెట్ వస్తుందని అందరూ భావించారు కానీ అలా జరగలేదు. రెండో లిస్టులోను రాకపోవడంతో బిజెపి శ్రేణుల్లో తీవ్ర అయోమయ స్థితి నెలకొంది. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఇటీవల బీజేపీలో చేరిన కాటారం సింగిల్ విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి కి టికెట్ లభించే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సునీల్ రెడ్డికి టికెట్ ఇవ్వకపోతే పార్టీ నుండి తప్పుకుంటామని నియోజకవర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలు పార్టీ నాయకత్వానికి సూచించడంతో మూడో లిస్టులో సునీల్ రెడ్డి పేరును ప్రకటించారు. మంథని ప్రాంతాల్లో అంతంత మాత్రంగా ఉన్న భారతీయ జనతా పార్టీ పరిస్థితి సునీల్ రెడ్డి కృషితో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ పరిస్థితి రోజురోజుకు బలపడుతూ వచ్చింది ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీలకు దీటుగా ప్రతిరోజు బీజేపీలో కూడా చేరికలు జరుగుతుండడం పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుంది. మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామ్ రెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన సునీల్ రెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో అమెరికాలో మంచి ఉద్యోగాన్ని విడిచిపెట్టుకొని తెలంగాణ ఉద్యమానికి తన వంతు సహకారాన్ని అందించారు. అప్పట్లో టిఆర్ఎస్ టికెట్ సునీల్ రెడ్డికే లభిస్తుందని అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా ప్రస్తుత బిఆర్ఎస్ మంథని అభ్యర్థి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కు మంథని టికెట్ కేటాయించడం జరిగింది. ఈ విషయంలో తీవ్ర నిరుత్సాహానికి గురైన సునీల్ రెడ్డి కొంతకాలం తర్వాత బిజెపిలో చేరి మంథని ప్రాంతంలో బిజెపి బలోపేతానికి తీవ్రంగా కృషి చేశారు.

## బీఆర్ఎస్‌కు ప్రతిబంధకంగా మారిన

# 'బంధు' పథకాలు

**- రైతు బందు పథకం తప్ప మిగితా బందు పథకాలు కేవలం తమ అనుయాయుల కోసమేనా**

**- ప్రజల్లో పేరుకు పోయిన ఎంఎల్ఏల అవీనీతి, అక్రమాలు**

**- పథకాల మత్తులో మళ్ళీ ఓట్లు దండుకునే పన్నాగం**

**- ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేఖతనే నేడు ఎంఎల్ఏలకు ఎదురవుచున్న నీలదీతలు, హత్య ప్రయుత్నాలు.**

**- లబ్దిదారులు వందల్లో- ఆశావాహులు లక్షల్లో**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రైతుబంధును పుట్టించిదే నేనని, 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్‌కు ఎన్నడు రైతులను ఆదుకోవాలనే రాలేదని సీయం కేసీఅర్ విమర్శించారు. ఎన్నికల ముందు మళ్లీ ఇప్పుడు వచ్చి ఒక్క అవకాశం అంటున్నరని11 సార్లు అవకాశం ఇచ్చిప్పుడే ఏమీ చేయలేదు. ఇప్పుడు ఒక్క ఛాన్స్ ఇస్తే చేస్తారా అని ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత, సీయం కేసీఅర్ కాంగ్రెస్‌ను ఉద్దేశించి చేస్తున్న విమర్శలు, వ్యాఖ్యలు ప్రసంగం వరకు బాగానే ఉన్నా బీఆర్ఎస్‌కు 'బంధు' పథకాలే గుదిబండగా మారుతున్నట్లు కనిపిస్తోంది.పదేళ్ల పాలనతో ఇప్పటికే బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న ఓటర్లకు కేసీఆర్ ప్రవేశపెట్టిన బంధు పథకాలు అందకపోవడంతో ఓట్ల కోసం వెళ్తున్న అభ్యర్థులకు అడ్డగింతలు, నిలదీతలు, చివరకు హత్యాయత్నం కూడా 7తప్పడం లేదు.కేసీఆర్ ప్రవేశ పెట్టిన బంధు పథకాలు అర్హులకు అందకపోవడంతో ఇప్పుడు బీఆర్ఎస్‌కు సమస్యగా మారింది. రైతుబంధు ఇస్తారో లేదో స్పష్టత లేదు. అదే సమయంలో దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు పేరుతో ప్రవేశ పెట్టిన పథకాల్లో లబ్ధిదారులు వందల్లో ఉంటే ఆశావహులు లక్షల్లో ఉన్నారు. వీరంతా ఇప్పుడు బీఆర్ఎస్ నేతలను నిలదీస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న పథకాలే ఇప్పుడు అధికార పార్టీని ఇబ్బందులోకి నెట్టేస్తున్నాయి. ఓట్లు గుమ్మరిస్తాయనుకున్న ఆయా పథకాలు తమకు ఫలితాలను తెచ్చిపెట్టకపోగా

ప్రతిబంధకాలుగా మారుతున్నాయని అభ్యర్థులు ఆందోళన చెందుతన్నారు.

### గులాభి పార్టీ కార్యకర్తలకే లబ్ధి, సామాన్యులకు నో..

బంధు పథకాల్లో ఒక్క రైతుబంధు మినహా మిగతా మూడు దళితబంధు, బీసీబందు, మైనారిటీ బందు వంటి పథకాలు కేవలం బీఅర్ఎస్ కార్యకర్తలకే అందాయి. సొంత పార్టీ నేతలకే లబ్ధి చేకూర్చిన ఎమ్మెల్యేలు ఇప్పుడు ఓట్లు అడిగేందుకు ప్రజల్లోకి వస్తుండగా నిలదీతలు ఎదుర్కొంటున్నారు. పార్టీ కార్యకర్తలు కాకుండా నిజమైన లబ్ధిదారులు నియోజకవర్గానికి పది నుండి పదిహేను మందికి మించి కానరావడం లేదు. అర్హులు మాత్రం వందల్లో ఉంటున్నారు. ఇదే అభ్యర్థుల ప్రచారానికి ఆటంకంగా మారుతోంది. హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో ప్రారంభించిన దళితబంధుతో పాటు ఎన్నిలకు కొద్ది రోజుల ముందు ప్రారంభించిన బీసీబంధు, మైనారిటీబంధు పథకాలు అర్హులకు అందడం లేదు.







### నేతల ఇళ్లచుట్టు ప్రదక్షిణ..

పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరు ప్రభుత్వ కార్యాలయాలు, నేతల ఇళ్ల చుట్టు ఎన్ని రోజులు తిరిగినను ఫలితం శూన్యం. ఇప్పుడు నేతలే ఓట్ల కోసం ఊళ్లకు వస్తున్నారు. నేతల చుట్టు తిరిగి తిరిగి విసిగిపోయి ఉన్న ప్రజలు తమ ఊళ్లకు వస్తున్న నేతలను నిలదీస్తు, మీకు అనుకూలంగా ఉన్న వాళ్లకు మాత్రమే స్కీములను ఇచ్చారని మాకెందుకు ఇవ్వలేదని నిలదీస్తున్నారు. దళిత, బీసీ, మైనారిటీ బంధు పథకాలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చినను బాగుండేదని అంటున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేసిన రాజు దళితుడు కావడం, దళితబంధు రాకపోవడంతోనే ఈ ఘాతుకానికి యత్నించాడని తెలుస్తోంది. ఈ అసంతృప్తి పెరిగితే మొదటికే మోసం వస్తుందని బీఆర్ఎస్ నేతలుకంగారు పడుతున్నారు.

# విద్యార్థులతో పనుల



**వర్ని (ప్రశ్న న్యూస్)** నిజాంబాద్ జిల్లా వర్ని మండలం అంతాపూర్ తాండ గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో బకెట్లతో నీళ్లు మోపిస్తూ పనులు చేయిస్తున్న దృశ్యం పలువురికి నువ్వేరా పరుస్తుంది. అత్యంత దూరం నుంచి విద్యార్థులచే నీళు మోయిస్తున్న దృశ్యం చూసి పలువురు వేలు కోరుకుంటున్నట్టు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ఓబీసీ నేత మోడీని ప్రధాన మంత్రిని చేసిన ఘనత బీజేపీదే

**- బీజేపీ శాసనసభ్యుడు రాజాసింగ్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్),** ఓబీసీ నేత నరేంద్రమోదీని ప్రధానమంత్రిని చేసిన ఘనత బీజేపీదే అని బీజేపీ శాసనసభ్యులు రాజాసింగ్ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్.. బీసీ ద్రోహుల పార్టీలు అని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి కాకుండా ఆ పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు. బీసీలను సీఎం చేస్తామని బీజేపీ చెబుతుంట కులం కంటే గుణం ముఖ్యమని ఒకరు, కుల గణన పేరుతో మరొకరు మాట్లాడుతూ బీసీ సీఎం నినాదాన్ని నీరుగార్చే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలను అడుగడుగునా అవమానిస్తున్నారని తెలిపారు. 50 శాతానికిపైగా జనాభా ఉన్న ఓబీసీలంతా తమ దమ్ము చూపే సమయం వచ్చింది. తెలంగాణలోని బీసీలంతా ఆ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పాలి. బీసీలంతా ఏకమై ఎన్నికల్లో ఆ పార్టీలను ఓడించి తెలంగాణ పొలిమేరల దాకా తరిమి తరమి కొట్టాలని కోరుతున్నానని తెలిపారు. బీసీలపట్ల రాహుల్ గాంధీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించే దమ్ముందా? అని ప్రశ్నించారు. బీసీల పట్ల ప్రేమ ఒలకబోస్తున్న కేసీఆర్, కేటీఆర్ లకు బీసీని సీఎం చేస్తామని ప్రకటించగలరా? అని సవాల్ విసిరారు.కనీసం కల్వకుంట్ల కుటుంబ సభ్యులెవరూ సీఎం పదవి చేపట్టబోరని, ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోని అర్హులైన నాయకుడికి సీఎం పదవి ఇస్తామని చెప్పే సత్తా ఉందా? అని రాజాసింగ్ సవాల్ విసిరారు. బీసీలపట్ల నిజమైన ప్రేమ, చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన ఓబీసీ నేత నరేంద్రమోదీని ప్రధానమంత్రిని చేసిన ఘనత బీజేపీదే అన్నారు.. 27 మంది ఓబీసీలకు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించిన రికార్డు బీజేపీదే. దళిత, గిరిజన, మైనారిటీ నేతలను రాష్ట్రపతి చేసిన చరిత్ర బీజేపీదే అన్నారు. బీజేపీని విమర్శించే నైతిక అర్హత కాంగ్రెస్ కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కేసీఆర్ ప్రభుత్వ అవినీతి, నియంత, కుటుంబ పాలనను ఎప్పటికప్పుడు ఎండగడుతూ బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా ఆవిర్భవించిన పార్టీ బీజేపీ అన్నారు. తెలంగాణలో అధికారంలోకి రావడం తథ్యమని తెలిపారు.

## సమస్యల వలయంలో

# అంగన్వాడి సెంటర్

**- పొట్టిగుట్ట తాండలో సమస్యలు ఎవ్వరూ పట్టించుకోవటం లేదు**





**వర్ని (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా వర్ని మండలం పొట్టిగుట్ట తండా గ్రామంలోని అంగన్వాడి సెంటర్ సమస్యలకు నిలయంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అంగన్వాడి సెంటర్ పాతగా అవ్వడంతో పెచ్చులు ఊడిపడి ఎప్పుడు ఏమవుతుందో అన్న పరిస్థితిలో ఓవైపు అంగన్వాడీ సిబ్బంది మరోవైపు పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు భయాందోళనక పరిస్థితిలో సతమతమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అంగన్వాడీ కార్యాలయంలో నీటి సమస్య అధికంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు, అంగన్వాడి సెంటర్ కు దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోసిన దుస్థితి ఏర్పడుతుందని పలురు విమర్శలు చేస్తున్నారు అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల సౌకర్యం కూడా సక్రమంగా లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంగన్వాడి భవనం పెచ్చులు ఊడుతుందని ఎప్పుడూ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎన్ని సార్లు సంబంధిత అధికారులకు పాలకుల కు చెప్పినా పట్టించు కోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఏళ్ల నుంచి సమస్యలకు నిలయంగా అంగన్వాడి సెంటర్ మారిందని ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్కు చరవాణి ద్వారా వివరణ కోరగా సమస్యలు పరిష్కరిస్తామని సమాధానం తెలిపారు.





## అధికార పార్టీలో

# వింత నాయకులు

**- వీళ్ళ మనుగడ పార్టీకి ప్రమాదమా? - షోకు లకు తప్ప ఓట్లకు పనికి వస్తారా?**



జగిత్యాల(ప్రశ్న న్యూస్) అధికార పార్టీ అనగానే అంగ బలం అధికార బలం మెండుగా ఉంటాయి అని అందరూ అనుకుంటాం కానీ వీటి మధ్యలో షో గాళ్లు పుట్టుక వచ్చారు ఖద్దరు బట్టలు వేసుకొని, ఫోటోలకు ఫోజులు ఇచ్చుకుంటూ ఎలాంటి ప్రజా ప్రబల్యం లేకున్న మేమే లీడర్ల మంటూ షో చేసే ఈ వర్గం పార్టీ మనుగడకే ప్రమాదకరంగా మారింది.ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు కనికట్టు చేస్తు అబద్దాలతో అధినేతను నమ్మిస్తు దళారీగా మారి దౌర్జన్యాలు చేస్తూ పబ్బం గడుపు కుంటున్నారు ఎన్నికలు దగ్గరకి వస్తున్న సమయంలో పార్టీలో చేరే వారికంటే వెళ్లే వారు ఎక్కువగా ఉన్నారు, రాయికల్ లో మైనార్టీ వర్గం నుండి బారీ యెత్తున కాంగ్రెసులో చేరగా ఇటీవల బి.అర్.ఎస్. లో కౌన్సిలర్ దంపతులు పట్టుమని పది రోజులుగా కూడ పార్టీలో ఉండక తిరిగి అదే పాత పార్టీలో మరల చేరినారు.ఉద్యమ పార్టీలో ఉద్యమకారులకు చోటే కరువైంది ఎలాంటి రాజకీయ అనుభవం, ప్రజాక్షేత్రంలో ఎలాంటి పేరు ప్రతిష్టలు లేని వారి మోహానికి ఒక్క ఓటు కూడా పడని ఉత్సవ భజన నేతలను దూరంగా ఉంచాలని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

### మంచి మనిషికి మచ్చ తెచ్చేలా ఉన్నారు..

ఇలాంటి వారు సార్ చుట్టూ ఉంటూ మంచి మనిషికి మచ్చ తెచ్చేలా ఉన్నారని,ఆయనకు అబద్ధాలు చెప్త,తప్పుదారి పట్టిస్తున్నారు అని సీనియర్ నాయకుల పేరుతో, కుర వృద్ధులకు ప్రాధాన్యం ఇస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వారికే ప్రజా ఆదరణ ఉన్నదని బ్రమలో యువతను నిర్లక్షం చేస్తూ వారిని పట్టించు కోవడం లేదు. పార్టీలో ఉండి వీరి ఆగడాలు బరించలేక సార్ మీద అభిమానం ఉన్న పార్టీకి దూరంగా అనేక మంది నాయకులు ఉండడం పార్టీకి తీరని లోటుగా చెప్పవచ్చు తెలంగాణ ఉద్యమకారులను సీనియర్ నాయకులను దూరం అయ్యారు, గ్రామ గ్రామాన ఉన్న కార్యకర్తలు సైతం సార్ ను కలవాలంటే,ఈ షో బాబులా పర్మిషన్ తప్పనిసరి, ఇటీవల తెరమీదికి వచ్చిన ఖద్దరు షోకేస్ లు చూడ్డనికి తప్ప ఓట్లకు పనికిరారు అని

ఆ పెద్దమనిషి గ్రహించక పోవడం ఆయన వైఫల్యం, రానున్న ఎన్నికల్లో ఇదే శాపంగా మారే అవకాశం ఉందా అనేది కాలమేనిర్ణయించాలి,జై కొడితే మనవాళ్లే ఉన్నది ఉన్నట్లు నిజాలు చెప్తే పగ వాళ్లే అనే ఈ తీరును ఆయన మానుకుంటే శత్రువును సైతం మిత్రులు గా ఆహ్వానిస్తే అలిగిన వారిని సైతం అన్నలా అక్కున చేర్చు కుంటే నిరాశతో ఉన్నవారికి సైతం ఆశలు రేపి అండగా ఉంటే ఆయన గెలుపు తథ్యం అనవచ్చు కానీ ఆయన తీరు ను మర్చుకుంటారా.?ఈ షో డూప్ గాళ్లు ను ఆయన దూరం పెడతారా.?సందేహమేకానీ ఆయన అభిమానులు సైతం ఆయన మంచితనం గొప్పతనం ఇలాంటి స్వార్థపరుల వలన మసక బారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588